ప్రభాత సమాచారం
https: epaper.
prabhathasamacharam.com
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
■ గురువారం | 20 నవంబర్ 2025 | ■ 11 పేజీలు

3



## సాండ్ బజార్ ద్వారా ఇసుక అక్రమ రవాణా నియంత్రణ

# అడవి బిడ్డలందరికి సంక్షేమ, అభివృద్ధి ఫలాలు








- పేదల జీవన ప్రమాల్లో మార్పులు తీసుకోరావడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం
- రాయి సెంటర్ల ప్రతినిధులు, గ్రామాల పటేళ్ల సమావేశం లో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్
- అపరిష్కృత సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశం

**ఉట్నూర్, నవంబర్ 19 (ప్రభాత సమాచారం)**

రాయి సెంటర్ ల సార్మేడిలు, గోండు గూడాల పటేళ్లతో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ సమావేశమయ్యారు. బుధవారం ఉట్నూర్ మండలం లోని లక్షెట్టిపేట్ గ్రామం లో ఏర్పాటు చేసి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసారు. సమావేశం లో వందకు పైగా గ్రామాలకు చెందిన పటేల్లు, సార్మేడి లతో పాటు వివిధ శాఖ అధికారులు కూడ హాజరయ్యారు. ఆదివాసీ ప్రాంతాల్లో చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ఎమ్మెల్యే వారికి వివరించారు.గ్రామాల్లో నెలకొని ఉన్న సమస్యలను తెలుసుకొన్నారు.సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను డిమాండ్ ఆదేశించారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ మాట్లాడుతు సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అడవి బిడ్డలందరికి అందేలా కృషి చేస్తున్నామని అన్నారు. పేద ప్రజల జీవన ప్రమాల్లో మార్పులు తీసుకోరావడమే ప్రజా ప్రభుత్వ లక్ష్య మన్నారు.గ్రామాల్లో మౌలిక సదుపాయల కల్పనకు అధికారులు సూక్ష్మ ప్రణాళికలతొ ముందుకు సాగాలని సూచించారు. ముఖ్యంగా గ్రామాలకు వెళ్లడానికి రోడ్లు, గ్రామాల్లో అంతర్గత రోడ్లు, తాగు నీరు, విద్యుత్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ఆదిలాబాద్ జిల్లాలో అనేక అబివృద్ధి కార్యక్రమాలకు శంకుస్ధాపనలు జరిగి పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు శరవేగం తొ సాగుతున్నాయన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు వివరించారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, రేషన్ కార్డుల పంపిణీ, ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ , మహిళలకు స్వయం ఉపాధి కోసం రుణాలు తదితర కార్యక్రమాలను సమావేశం లో వివరించారు. అధికారులు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించాలని అన్నారు. అటవీశాఖ అధికారులు వ్యవహారిస్తున్న తీరు కారణంగా అభివృద్ధి పనులకు ఆటంకం కలుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలను అటవీ అధికారులు అడ్డుకోవడమే కాకుండా ఆదివాసుల పైన కేసులు పెట్టడం సమంజసం కాదన్నారు. అటవిశాఖ వల్ల ఆదివాసి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. ఎదుర్కోవాల్సి వస్తుంది. ఈ సమావేశానికి అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చినప్పటికీ నిర్లక్ష్యంగా సమావేశానికి రాకపోవడం పై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేసారు.వారిపై తగిన చర్యలు తీసుకునే విధంగా పై అధికారులకు మంత్రికి ఫిర్యాదు చేస్తానని ఎమ్మెల్యే హెచ్చరించారు. సమావేశంలో ఆదివాసీ సర్మేడీలు, పటేళ్లు, రాయ్ సెంటర్ ప్రతినిధులు , అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉట్నూర్‌లో ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

పాల్గొన్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**ఉట్నూర్, నవంబర్ 19 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇందిరాగాంధీ 108వ జయంతి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ పటేల్ తొ పాటు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనేక సంస్కరణలు అమలు చేసిన ఇందిరా గాంధీ దేశాన్ని అభివృద్ధి పథం వైపు నడిపించారన్నారు. మొదటి మహిళా ప్రధానిగా ఆమె దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు .ఇందిరా గాంధీ జయంతి సందర్బంగా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ చీరెల పంపిణీ కార్యక్రమం మహిళల కోసం ప్రారంభిస్తున్నారని , ప్రజా ప్రభుత్వంలో మహిళా సాధికారత దిశగా అనేక పతకాలు మొదలు పెట్టాం అని ఆయన అన్నారు . ఈ కార్యక్రమంలో జైనూర్ , ఇంద్రవెల్లి , ఎఎంసి ఛైర్మెన్లు , కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ కలెక్టర్‌కు ఘన స్వాగతం



## కేటీఆర్‌ది డ్యామేజ్ కవర్ చేసుకునే పర్యటన

బోథ్ అసెంబ్లీ ఇంచార్జి ఆడె గజేందర్ రైతుల పేరు చెప్పి రాజకీయాలు చేయవద్దని హితవు



10



## ఇప్ప పువ్వు లడ్డు ఆరోగ్యానికి శ్రేయస్కరం

ఉట్నూర్‌లో మోహ లడ్డూల తయారీ, విక్రయ కేంద్రాన్ని ప్రారంభించిన ఖానాపూర్ నియోజకవర్గ శాసన సభ్యుడు వెడ్మ బొజ్జు పటేల్

**ఉట్నూర్, నవంబర్ 19 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంలో మోవా లడ్డూల తయారీ, విక్రయ కేంద్రాన్ని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ బుధవారం ప్రారంభించారు.జైనూర్ ఎఎంసీ డైరెక్టర్ తొడసం రాధాభాయ్ నెలకొల్పిన ఈ కేంద్రాన్ని ఉట్నూర్ పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. లడ్డులు, పచ్చడ్లు, ఐటిడిఎ ద్వారా తయారు చేయబడే సరుకులను మొదటి బోణీ చేశారు .గర్భిణీ స్త్రీలకు ఉపయోగకరమైనవి అని అన్నారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.





# కూరగాయల సాగుకు ప్రోత్సాహం

- దిగుమతి భారం తగ్గించేందుకు సర్కార్ నిర్ణయం
- అవగాహన కల్పిస్తే అన్నదాతలకు మేలు

**బెజ్జూర్, నవంబర్ 19 (ప్రభాత సమాచారం)**
కూరగాయలు సాగు చేసే రైతులను మరింత ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సమీకృత ఉద్యాన మిషన్ పథకం కింద ఒక ఎకరా సాగు చేసే రైతుకు రూ. 9,600రాయితీ రూపంలో ఇవ్వనున్నట్లు ప్రకటించింది. ఉద్యానవన శాఖ ఒక ఎకరాలో కూరగాయలు సాగు చేస్తే 6టన్నుల ఉత్పత్తి వస్తుందని అంచనా వేసింది. విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు కొనుగోలు, సస్యరక్షణ చర్యలతో పాటు యాజమాన్య పద్ధతుల కింద ఎకరాకు రూ. 24వేలు ఖర్చు అవుతుందని లెక్కించింది. ఈ క్రమంలో 40శాతం రాయితీ ఉత్పత్తిదారుల ఖాతాలో నేరుగా జమ చేయాలని ఆదేశించింది. టమాట, బెండ, దొండ, కాకర, చిక్కు డు, పచ్చి మిరప, క్యాబేజీ, క్యాలీఫ్లవర్, క్యాప్సికం, సోరకాయ తదితర తోటల సాగుకు ముందుకు వచ్చే రైతులు సంబంధిత ఉద్యాన శాఖాధికారులకు దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి రాయితీకి ఎంపిక చేస్తారు. రెండున్నర ఎకరాల వరకు రాయితీ అందించనున్నారు. సాగు ప్రారం భించి గుర్తింపు పొందిన నర్సరీలు లేదా ఉద్యాన వన శాఖ నుంచి నారు లేదా విత్తనాలు కొనుగోలు చేస్తే వెంటనే నిధులు జమ చేస్తారు. ఈ నిర్ణయం సాగుదారులు సంతోషం వ్యక్తం చేస్తు న్నారు. రాయితీ మూలంగా రాబోయే రోజుల్లో కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో కూరగాయల సాగు విస్తీర్ణం పెరిగి కొరత తీరే అవకాశం ఉంది. కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో వానాకాలం, యాసంగి సీజన్లను కలుపుకొని 7,800 ఎకరాల్లో వివిధ కూర గాయల పంటలను రైతులు సాగు చేస్తున్నారు. జిల్లాలో సుమారుగా 6,200మంది రైతులు కూరగాయలు సాగు చేస్తూ జీవనం పొందుతున్నా రు. జిల్లాలో పెద్దగా జలవనరులు లేక ప్రభుత్వ ప్రోత్సాహం లేని కారణంగా సాగుకు దూరంగా ఉంటున్నారు. జిల్లాలో అధికంగా స్థానిక అవసరాల మేరకే కూరగాయలు ఉత్పత్తి చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని రైతులు అర, ఒక ఎకరం భూమిలో మాత్రమే సాగు చేసే అవకాశాలు ఉన్నాయి. వ్యవసాయ భూముల్లో సాగునీటి వనరులు లేక, ఇతర ప్రాంతాల నుంచే ఎక్కువగా దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. జిల్లాలో ఎక్కువగా కేవలం కాగజ్‌నగర్ పరిసర ప్రాంతాల్లోని నజ్రూల్‌నగర్ ఏరియాలో మాత్రమే కూరగాయల సాగుకు రైతులు ఆసక్తి చూపుతున్నారు. మిగితా ప్రాంతాల్లో తక్కువ సాగు చేస్తున్నారు. జిల్లాలో పండిస్తున్న కూరగాయలను ఇక్కడ సరైన మార్కెట్ సౌకర్యం లేని కారణంగా మంచిర్యాల, బెల్లంపల్లి, పక్కన ఉన్న మహారాష్ట్రకు తీసుకెళ్లి విక్రయిస్తున్నారు. అదే ఇక్కడ రైతుబజార్ లాంటి సదుపాయం ఉన్నట్లయితే రైతులు ఇక్కడే అమ్ము కునే అవకాశం ఉంటుంది. కూరగాయల సాగుకు అనువైన వసతులు లేక వాణిజ్య పంటల వైపు రైతులు మొగ్గుచూపుతున్నారు.

**సాగు పెరిగే అవకాశం..**
రాష్ట్ర ప్రభుత్వం స్థానికంగా ఉన్న రైతులను ప్రోత్సహించేందుకు కూరగాయల సాగుకు రాయి తీలు ఇచ్చేందుకు నిర్ణయం తీసుకుంది. దీంతో జిల్లాలో కూరగాయల సాగు పెరిగే అవకాశం ఉంది. జిల్లాలో జనాభాకు సరిపడా కూరగాయలు పెంచాలనే ఆక్ష్యంతో రైతులను ప్రోత్సహించేందుకు రాయితీలు ప్రకటించింది. ఇప్పటికే జిల్లాలో ఎంత మేర సాగు అవుతుంది. ఇంకా ఎంత అవ సరమో అన్నదానిపై అధికారులు లెక్కలు వేశారు. జిల్లాలో మరో ఇరవై వేల ఎకరాల్లో సాగు చేసిన ట్లయితే కూరగాయల కొరత ఉండదని అధికారులు భావిస్తున్నారు. దీంతో రైతులకు మేలు జరగడమే కాకుండా ఆర్థికంగా అభివృద్ధి పరిచి స్థానిక అవస రాలు తీర్చే అవకాశం కూడా ఉంటుంది.





## నకిలీ ఓనర్‌ను సృష్టించి ఆస్తి రిజిస్ట్రేషన్..!

**ముథోల్, నవంబర్ 19 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలో పథకం ప్రకారం నకిలీ ఓనర్‌ను సృష్టించి, ఆ వ్యక్తి పేరుపై ఆస్తికి సంబంధించిన నకిలీ పత్రాలు రూపొందించి అక్రమంగా ఇతరుల పేరుతో రిజిస్ట్రేషన్ చేసిన మోసగాళ్ల పై కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ గోపీనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కేసు దర్యాప్తులో వెలుగులోకి వచ్చిన పలు విషయాలను వివరించారు. పట్టణంలోని బ్రాహ్మణగల్లీలో గల ఇంటి నెం. 2-2-161కి అసలు యజమానికి తెలియకుండా చాట్లవార్ శైలేష్, గోగుర్ రాజు, రఫీయుద్దీన్, ఇంతియాజ్‌లు అసలు యజమాని శైలేష్ పేరిట ఉన్న ఆస్తిని, అదే పేరుతో నకిలీ వ్యక్తిని “యజమాని”గా సృష్టించి ఆస్తిని రోహిత్ అనే వ్యక్తికి రూ. 10,00,000కి రిజిస్ట్రేషన్ చేయించారని తెలిపారు. మోసాన్ని తెలుసుకున్న అసలు ఓనర్ ఫిర్యాదు చేయడంతో దర్యాప్తులో పూర్తి బాగోతం బయటపడిందని, ఈ మోసానికి పాల్పడ్డ నలుగురు నిందితులపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఆధారాలుగా వాట్సాప్ చాట్‌లు, నకిలీ పత్రాలు, కాల్ లాగ్‌లు, ఆర్థిక లావాదేవీల వివరాలు, సాక్షుల వాంగ్మూలాలు ఉన్నాయని, పూర్తి బాధ్యత ఎవరిదో తేల్చేందుకు దర్యాప్తు మరింత లోతుగా కొనసాగుతోందని సీఐ వెల్లడించారు.

# ఆపదలో అండగా సీఎం సహాయనిధి

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండె విఠల్**

**కాగజ్‌నగర్, నవంబర్ 19 (ప్రభాత సమాచారం)**
ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతోందని, ఈ పథకం ఆపద సమయంలో సంజీవనిలా పని చేస్తుందని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండె విఠల్ అన్నారు. బుధవారం కాగజ్నగర్ పట్టణంలోని ఆయన నివాసంలో పలువురు లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. పెంచికలపేట గ్రామానికి చెందిన సుంకరి భాగ్య, కాగజ్‌నగర్‌కు చెందిన పోతరాజుల కవితలకు సంబంధించిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్సీ దండె విఠల్ అందజేశారు. వారి ఆరోగ్య ఖర్చుల నిమిత్తం మంజూరైన ఈ సహాయాన్ని అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రికి, ఎమ్మెల్సీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దండె విఠల్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పేదల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తోందని, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వేలాది మంది పేద ప్రజలు



కార్పొరేట్ వైద్య సేవలను ఉచితంగా పొందుతున్నారని తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఇది గొప్ప ఆసరాగా నిలుస్తోందని పేర్కొన్నారు. అలాగే, నియోజకవర్గంలో వైద్య సహాయం అవసరమైన వారు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అందుకు అవసరమైన సహాయ సహకారాలను తన కార్యాలయం ద్వారా అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక తాజా మాజీ మున్సిపల్ చైర్మన్, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల జిల్లాకు జాతీయ స్థాయి గుర్తింపు తీసుకురావడం అభినందనీయం

**మంచిర్యాల, నవంబర్ 19 (ప్రభాత సమాచారం)**



కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి 6వ జల పురస్కారాలలో భాగంగా మంచిర్యాల జిల్లాకు జాతీయస్థాయిలో గుర్తింపు తీసుకువచ్చిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ను జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, రెవెన్యూ శాఖ ఉద్యోగులతో కలిసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. జాతీయ స్థాయి పురస్కారాలలో మొదటి 3 స్థానాలలో మంచిర్యాల జిల్లా స్థానం సంపాదించి అవార్డుతో పాటు 2 కోట్ల రూపాయల నగదు పురస్కారాన్ని పొందింది.




## సీపీఆర్‌పై అవగాహన కలిగి ఉండాలి

**బేల, నవంబర్ 19 (ప్రభాత సమాచారం)**
సీపీఆర్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని బేల సీఐ శ్రవణ్ కుమార్ మెడికల్ ఆఫీసర్ వంశీ కృష్ణ అన్నారు. బుధవారం బేల పోలీస్ స్టేషన్ లో రోడ్డు భద్రతలో భాగంగా సీపీఆర్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రతలో భాగంగా పలువురికి ప్రథమ చికిత్స బాక్స్ లను అందజేశారు. ఇటీవల కాలంలో ఆకస్మిక గుండెపోటు వల్ల అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని, నివారణ చేయాలంటే సీపీఆర్ గురించి ప్రతి ఒక్కరికీ తెలిసి ఉండాలని సూచించారు. సీపీఆర్ వల్ల వారిని ఆకస్మిక గుండెపోటు నుంచి కాపాడే ప్రయత్నం చేయవచ్చన్నారు. ప్రతి ఒక్కరూ ఈ మెలకువలు తెలుసుకోవాలని సూచించారు.

## సభను విజయవంతం చేయాలి

**జన్నారం, నవంబర్ 19 (ప్రభాత సమాచారం)**
నవంబర్ 26వన ఢిల్లీలో జాతీయ మాల మాహ నాడు ఆధ్వర్యంలో జరిగే రాజ్యాంగ హక్కుల సాధన సభను విజయవంతం చేయాలని మాల మహానాడు రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బిఆర్ బెంజిమెన్ పిలుపునిచ్చారు. బుధవారం జన్నారంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద రాజ్యాంగ హక్కుల సాధన సభకు సంబంధించిన వాల్ పోస్టర్లను విడుదల చేశారు. రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి నిర్వహించే ఈ సభకు దళిత నాయకులు తరలి రావాలని కోరారు. కార్యక్రమాల్లో మాల మహానాడు నాయకులు బండ దేవేందర్, అక్క వత్తుల దేవయ్య, పిట్ట రాజారావు ఆల్లట్ నరసయ్య, శాంతయ్య, కండ్ల తిరుపతి, దుర్గం అమృత రావు, కూర్మ శంకర్ కుంభాల రాజన్న, తీగల నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# చీరల పంపిణీని పండుగ వాతావరణంలో నిర్వహించాలి



**ఆదిలాబాద్, నవంబర్ 19 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో మహిళల ఉన్నతి- తెలంగాణ ప్రగతి కార్యక్రమం కింద చీరల పంపిణీని పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని అదనపు కలెక్టర్ శ్యామలాదేవి తెలిపారు. బుధవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఉన్నతాధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు, గ్రామీణాభివృద్ధి, మున్సిపల్ శాఖల అధికారులు కలెక్టరేట్ సమావేశ మందిరం నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్‌తో కలిసి ఆమె మాట్లాడుతూ, జిల్లాలోని 13,612 స్వయం సహాయక సంఘాలకు చెందిన 1,48,052 మంది మహిళలకు చీరలను పంపిణీ చేయనున్నట్లు వివరించారు. ఇప్పటివరకు 1,04,379 చీరలు జిల్లాకు చేరినట్లు తెలిపారు. పంపిణీ షెడ్యూల్‌ను



ఖరారు చేసి, లబ్ధిదారుల ఆధార్, ఫోటో, అవసరమైన వివరాల నమోదును తప్పనిసరిగా చేపట్టాలని సూచించారు. కార్యక్రమాలకు స్థానిక ప్రజాప్రతినిధులను ఆహ్వానించి, నిర్వహించాలని సంబంధిత సిబ్బందికి ఆదేశించారు. చీరల పంపిణీని సమన్వయంతో, పండగ వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని శాఖలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఈ సమావేశంలో డీఆర్డీఓ రవీందర్, మున్సిపల్ కమిషనర్ రాజు, మండల సమైక్య అధ్యక్షురాలు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.









# సాండ్ బజార్ ద్వారా ఇసుక అక్రమ రవాణా నియంత్రణ

- అభివృద్ధి పనులపై నిర్లక్ష్యంత వహిస్తే చర్యలు
- మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం చర్యలు
- లబ్ధిదారులకు ఇందిరమ్మ చీరల పంపిణీ
- రాష్ట్ర కార్మిక, శాఖ మంత్రి గడ్డం వివేకానంద

**చెన్నూర్, నవంబర్ 19 (ప్రభాత సమాచారం)**

సాండ్ బజార్ ఏర్పాటు ద్వారా ఇసుక అక్రమ రవాణా నియంత్రించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. బుధవారం జిల్లాలోని చెన్నూరు మండలం బావురావుపేట గ్రామంలో ఏర్పాటు చేసిన సాండ్ బజార్‌ను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య, అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణాను నియంత్రించేందుకు సాండ్ బజార్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఇసుక అక్రమ రవాణా చేసే వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గత సంవత్సరం కంటే 18 శాతం అధికంగా పన్ను వసూలు జరిగిందని, ఈ అభివృద్ధిలో అధికారుల పాత్ర అభినందనీయమని తెలిపారు. ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమం ద్వారా అర్హులైన నిరుపేదలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని, ఇందులో భాగంగా గృహజ్యోతి పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తుందని తెలిపారు. 500 రూపాయలకు రాయితీ గ్యాస్ సిలిండర్ అందించడంతో పాటు మహిళల కొరకు చేపట్టిన ఉచిత బస్సు ప్రయాణం పథకంలో ఇప్పటి వరకు 8 వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు అందించిందని తెలిపారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా వైద్యసేవల విలువను 10 లక్షల రూపాయలకు పెంచి అందించడంతో పాటు ముఖ్యమంత్రి సహాయ నిధి అందించడం జరుగుతుందని తెలిపారు. నిరుపేదల సంక్షేమం కోసం రేషన్ కార్డుల పంపిణీ చేపట్టి జిల్లాలో దాదాపు 20వేల నూతన రేషన్ కార్డులను అందించడంతో పాటు చౌక ధరల దుకాణాల ద్వారా రేషన్ కార్డుదారులకు 12 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి సన్న బియ్యం అందించడం జరిగిందని తెలిపారు.

ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా 8 వేల ఇండ్లు గ్రౌండింగ్ చేయబడి, 5 వేల ఇండ్లు బేస్ మెంట్ స్థాయి వరకు నిర్మాణాలు జరిగి బిల్లుల చెల్లింపులు జరిగాయని తెలిపారు. నిరుపేదలకు విద్య, వైద్యం భారం కాకూడదని లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో చెన్నూర్ నియోజకవర్గంలోని సోమనపల్లిలో 250 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలను మంజూరు చేసి పనులు కొనసాగుతున్నాయని, ప్రభుత్వ పాఠశాలలలో అవసరమైన మరమ్మత్తులు, ఆర్. ఓ. ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. చెన్నూర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అభివృద్ధి పనుల కొరకు 2 కోట్ల 50 లక్షల రూపాయలు, జూనియర్ కళాశాల కొరకు 1 కోటి 50 లక్షల రూపాయలు మంజూరు చేసి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. చెన్నూర్‌లో 50 పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి సమర్పించడం జరిగిందని తెలిపారు. చెన్నూరు ప్రాంతంలో డయాలసిస్ ప్లాంట్ ఏర్పాటు చేసి 6 యంత్రాల ద్వారా బాధితులకు వైద్య సేవలు అందించడం జరుగుతుందని, గ్రామాలలో సోలార్ లైట్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సాండ్ బజార్ ద్వారా ఇసుక అక్రమ రవాణాను అరికట్టి ప్రణాళిక బద్ధంగా వినియోగదారులకు ఇసుకను అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఇసుకను ఉచితంగా అందిస్తుందని, ప్రభుత్వ భవనాల నిర్మాణాలకు ఇసుక తరలింపులో జాగ్రత్తలు వహిస్తున్నామని తెలిపారు. ఇందారం ప్రాంతం నుండి మందమర్రి, భీమారం, జైపూర్ ప్రాంతాలకు, కోటపల్లి నుండి టిజిఎండిసి ద్వారా వినియోగదారులకు ఇసుకను అందించడం జరుగుతుందని తెలిపారు. ఆన్ లైన్ బుకింగ్ లో అందిన వివరాల ప్రకారం వినియోగదారులకు ఇసుక పంపిణీ జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. చెన్నూరు మండలం కిష్టంపేట గ్రామంలోని రైతు వేదికలో అధికారులతో కలిసి మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల అభివృద్ధి, సంక్షేమం కొరకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. గడిచిన 2 సంవత్సరాలలో ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మహిళలకు 8 వేల కోట్ల రూపాయల లబ్ధి చేకూరిందని తెలిపారు. స్వయం సహాయక సంఘాలకు 21 వేల కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణ సదుపాయాన్ని కల్పించి ఆర్థిక అభివృద్ధికి ప్రోత్సహించిందని, 30 లక్షల రూపాయల చొప్పున 16 ఎలక్ట్రిక్ బస్సులను అందించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థులకు ఏకరూప దుస్తుల తయారీకి స్వయం సహాయక సంఘాల మహిళలకు అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. మహిళలు ఆర్థిక స్వావలంబన పొందే విధంగా అనేక కార్యక్రమాలు చేపట్టి అమలు చేస్తుందని తెలిపారు. అనంతరం చెన్నూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో డివిజన్, మండల స్థాయి అధికారులతో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి దిశగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపడుతుందని, ప్రతిపథకాన్ని మారుమూల ప్రాంతాలకు తీసుకువెళ్లి అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలు అందే విధంగా అధికార యంత్రాంగం సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, గృహ జ్యోతి, ఆసరా పింఛన్లు, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, గ్రామాలలో అంతర్గత రహదారులు, పారిశుద్ధ్యం ఇతర అన్ని రంగాలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సదుపాయాల కల్పన దిశగా అధికారులు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## జన్నారంలో ఘనంగా ఇందిరాగాంధీ జయంతి

**జన్నారం, నవంబర్ 19 (ప్రభాత సమాచారం)**

భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి, భారతరత్న, ఇందిరా గాంధీ జయంతి వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముజఫర్ అలీ ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో పేషెంట్లకు బ్రెడ్, పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మేకల మాణిక్యం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ ఇసాక్, మచ్చ శంకరయ్య, అజ్మీర నందు నాయక్, మామిడిపల్లి ఇందయ్య, దుమల్ల రమేష్, టేకుమట్ల పంకజ, లక్ష్మి, షాహిన్ ఫాతిమా, దాముక కరుణాకర్, ముత్యం సతీష్, దుర్గం గంగాధర్, హన్మంత రావు, సోషల్ మీడియా మండల కన్వీనర్ షాకీర్ అలీ, హజారుద్దీన్ రాహుల్ యాదవ్, బాదావత్ శేషురావు, బోడ రవి నాయక్, అబ్దుల్ ముజ్జు, కస్తూరి భూమన్న, కటుకూరి రమేష్, కంప సుధీర్ కుమార్, జిలకర గంగన్న, యాతం నాగేష్, గట్టయ్య, జెల్ల బాపు, గాజుల సత్తయ్య, ఆరె శిరీష్ కుమార్, చంద్రయ్య అజహర్ పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టంపై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలి

**కుభీర్, నవంబర్ 19 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా కుభీర్ మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలతో పాటు నిఘ్వ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సమాచార హక్కు చట్టంపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఆర్టీఐ సామాజిక కార్యకర్తల ఫోరం తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ సయ్యద్ కలీం మాట్లాడారు. విద్యార్థులు సమాచార హక్కు చట్టంపై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని, దరఖాస్తు చేసే విధానం మొదటి ఆప్పీలు, రెండవ అప్పీలు ఎలా చేయాలి అనే పరిజ్ఞానం కలిగి ఉంటే పారదర్శకత జవాబు దారీతనం పెరుగుతుందని తెలిపారు. ప్రతి భారతీయ పౌరుడు ఈ చట్టాన్ని వినియోగించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశ



పెడుతున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందే విధంగా కృషి చేయాలని పేర్కొన్నారు. లోకాయుక్త చట్టం, వినియోగదారుల హక్కుల గురించి విద్యార్థులు తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి విజయ్ కుమార్, హెచ్ ఎం గంగాధర్, సారంగాపూర్ మండల బాధ్యులు సయ్యద్ ఆబిద్ అలీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గడ్డంగూడ గిరిజనుల సమస్యలు పరిష్కరించాలి



**జన్నారం, నవంబర్ 19 (ప్రభాత సమాచారం)**

మండలంలోని దేవునిగూడెం పంచాయతీ పరిధిలోగల గడ్డం గూడెం కు వెళ్లే రహదారి అధ్వానంగా ఉందని ఆదివాసులు అనారోగ్యానికి గురైనప్పుడు జన్నారం ప్రభుత్వ ఆసుపత్రికి రావడానికి నానా ఇబ్బందులు పడాల్సి వస్తుందని, ఆ గ్రామాన్ని బుధవారం సందర్శించిన తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా నాయకులు ఎస్కే అబ్దుల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కనికరపు అశోక్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. గడ్డం గూడెంలో టిఏజీఎస్ గ్రామ శాఖ సమావేశం ఎల్లయ్య అధ్యక్షతన నిర్వహించగా ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎస్కే అబ్దుల్లా కనికరపు అశోక్ హాజరయ్యారు. ఈ సమావేశంలో గూడెంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పై ఆరా తీశారు. ముఖ్యంగా గూడెంలో 75 నివాసపు ఇండ్లు ఉన్నాయని, వీరికి తాగునీటి సౌకర్యం లేదు. వాగు నీరు తాగాల్సి వస్తుందని, గ్రామానికి వచ్చే రోడ్డు సౌకర్యం సరిగ్గా లేదని, చిన్నపిల్లలకి స్కూలు వసతి లేదని అట్లనే ఈ ఊరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాలేదని గ్రామ పెద్దలు తెలిపారు.

## ఆత్మ కమిటీ ఛైర్మెన్‌గా తాళ్ళపెల్లి రామారావు

**ఆసిఫాబాద్, నవంబర్ 19 (ప్రభాత సమాచారం)**

సిర్పూర్ నియోజకవర్గ ఆత్మ కమిటీ ఛైర్మెన్‌గా తాళ్ళపెల్లి రామారావుని నియమించినట్లు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ తెలిపారు. ఈ మేరకు ఆత్మ కమిటీ సభ్యులతో కూడిన పత్రాన్ని రామారావుకి బుధవారం అందజేసి శుభాకాంక్షలు చెప్పారు. రామారావు మాట్లాడుతూ.. తనపై ఎంతో నమ్మకంతో ఈ పదవి ఇచ్చిన ఎమ్మెల్సీకి ధన్యవాదాలు తెలియజేశారు.

## ఆదివాసీలు అందరూ ఏకమవ్వాలి

**బేల, నవంబర్ 19 (ప్రభాత సమాచారం)**

ఆదివాసీలు తమ హక్కుల కోసం ఇప్పటికైనా ఏకమై పోరాడాలని తుడుందెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోడం గణేష్ అన్నారు. బుధవారం బేల మండల కేంద్రంలో ఆదివాసీ పెద్దలతో సమావేశమయ్యారు. ఆదివాసీల విద్య, వైద్యం, రిజర్వేషన్‌తో పాటు అనేక హక్కులను లంబాడీలు లాక్కుంటున్నారని ఆరోపించారు. దీన్ని పరిష్కరించేందుకు పోరాడాలని పేర్కొన్నారు.





## యూరియాను తగ్గించి.. నానో యూరియాను వాడాలి

**కుభీర్, నవంబర్ 19 (ప్రభాత సమాచారం)**
మండలంలోని ఆయా గ్రామాలలో ఉన్న రైతులు తము పండించే వ్యవసాయ భూముల్లో యూరియా వాడడం వల్ల భూములు చెడిపోయి రైతులకు పంటలు అధికంగా పండకుండా దెబ్బతింటున్నయి. దింతో ఇప్పుడు రైతులు యూరియా వాడకాన్ని తగ్గించి నానో యూరియాను వాడుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి అంజిప్రసాద్ అన్నారు. బుధువారం మండలంలోని సోనారి గ్రామంలోని రైతు వేదికలో రైతులకు అధికారులు నానో యూరియా, నానో డిఏపినే పంట క్షేత్రలో వాడాలని రైతులకు అవగహన చెపట్టారు. దింతో రైతులకు అన్ని రకాల ఉపయోగాలు ఉండేలా ఉంటుందని సూచించారు. అనంతరం బైంసా ఆత్మకమిటి చెర్మన్ సిద్ధం వివేకానంద మాట్లాడుతూ.. గ్రామమలో ఉన్న రైతులు తప్పనిసరిగా నానో యూరియా నే పంటలకు పిచికారీ చేసేలా చూడలని అన్నారు. దింతో పాటు వ్యాపారాలు మొక్క జొన్న బ్యాగులు అధిక ధరలకు విక్రహించడం జరుగుతుంది. దీనికి సంబదించిన అధికారులు అధిక ధరలు విక్రహించే వారిపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ వీణ మండల వ్యవసాయ అధికారి సారిక, విస్తర్ణ అధికారి నారాయణ, గ్రామస్తులు రైతులు తదితరులు ఉన్నారు.

## మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి



**సారంగాపూర్, నవంబర్ 19 (ప్రభాత సమాచారం)**
భారతదేశాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్లిన గొప్ప వ్యక్తి భారత మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరాగాంధీ అని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంబడి రాజేశ్వర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సయ్య అన్నారు. బుధవారం ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలో ఇందిరాగాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారతదేశాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్లిన ఘనత ఇందిరమ్మకే దక్కుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దశరథ రాజేశ్వర్, రాజ్ మహమ్మద్,నర్సారెడ్డి,నారాయణ రెడ్డి,జగదీశ్వర్, నవీన్ రెడ్డి,భోజన్న, ముత్యం,చిన్నయ్య,పోతన్న, భూమన్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుని మృతి

**జన్నారం, నవంబర్ 19 (ప్రభాత సమాచారం)**



హైదరాబాద్ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో మంచిర్యాల జిల్లా జన్నారం మండలం మహమ్మదాబాద్ గ్రామానికి చెందిన రాంటెంకి సిద్దార్థ్ (20) అనే విద్యార్థి మృతి చెందాడు. మృతుని బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ సిద్దార్థ్ బిటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. మంగళవారం రాత్రి సిద్దార్థ్ పని మీద బైక్‌పై వెళ్తుండగా షాద్‌నగర్ సమీపంలో ఎదురుగా వస్తున్న ఆటో ఢీ కొట్టడంతో అక్కడిక్కడే మృతి చెందినట్లు తెలిపారు.

# ఘనంగా ఇందిరా జయంతి వేడుకలు

**చెన్నూర్, నవంబర్ 19 (ప్రభాత సమాచారం)**
ఇందిరా గాంధీ 108వ జయంతి వేడుకలు మంచిర్యాల జిల్లా కిష్టంపేట గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేశ అభివృద్ధిలో మహిళల పాత్రను పెంపొందించడానికి ఇందిరాగాంధీ రూపొందించిన సంక్షేమ, ఆర్థిక కార్యక్రమాలను గుర్తు చేశారు. పరిపాలన దక్షతతో భారత దేశ ఉక్కుమహిళగా పేరుగాంచిన వీరవనిత మాజీ ప్రధాని, భారతరత్న ఇందిరాగాంధీ అని అన్నారు. ఆమె దేశ ప్రధానిగా చేసి న అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలను గుర్తుచేసుకుంటూ శ్రద్ధాంజలి ఘటించారు. భారతదేశ ప్రజాస్వామ్యంలో అనేక సంస్కరణలు చేసి ప్రజాహిత నిర్ణయాలు తీసుకొని ఈ దేశ ప్రజలకు అమ్మగా ఇందిరా గాంధీ చిరస్మరణీయూరాలుగా నిలిచిందని అన్నారు.



నాలుగుసార్లు ప్రధానిగా పనిచేసిన మొట్టమొదటి మహిళా ప్రధాన మంత్రిగా ఇందిరాగాంధీ పేదరిక నిర్మూలన, బ్యాంకుల జాతీయకరణ వంటి ఎన్నో సాహసోపేత నిర్ణయాలను తీసుకోవడం జరిగిందన్నారు. మహిళా సాధికారతకు మార్గదర్శకురాలైన ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయమని ఆయన పేర్కొన్నారు.



**మంత్రికి సన్మానం ...**
జూబ్లీ హిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం కోసం కృషి చేసినందుకు మంత్రి వివేక్ ను చెన్నూరు కాంగ్రెస్ నాయకులు గజమాలతో సత్కరించారు. అనంతరం కార్యకర్తలు బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచుకుని విజయోత్సహాన్ని వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరిక



**కుభీర్, నవంబర్ 19 (ప్రభాత సమాచారం)**
మండలంలోని సెరపెల్లి గ్రామానికి చెందిన యువ నాయకుడు చావన్ క్రాంతి కుమార్ తో పాటు దాదాపుగా 200మందికి పైగా ముధోల్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నారాయణ్ రావు పటేల్ ఆధ్వర్యంలో బుధువారం చేరారు. ఈ సందర్బంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను చూసి బీజేపీ, బిఆర్ ఎస్ పార్టీ నుంచి కుభీర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బషీర్,పురం శెట్టి రవికుమార్ ఆధ్వర్యంలో సెరపెల్లి గ్రామం నుంచి అధిక సంఖ్యలో భారీగా పలువురు చేరడం తో వారికి నారాయణ్ రావు పటేల్ పార్టీలోకి తీసుకోని కండువాలు కప్పారు. దింతో ఆయన మాట్లాడుతూ గ్రామమలో పేద ప్రజలకు ప్రభుత్వం అందించే పథకాలు, అభివృద్ది పనులను అందించేందుకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని తెలిపారు. దీంతో పాటు గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణా పనులను పరిశీలించి తర్వాగా పూర్తి చేసి రెండో విడతలో మరి కొన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసేలా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ చంద్రే,తనూర్, కుంటల మాజీ ఎంపీపీ చంద్రకాంత్, భోజరం పటేల్,నర్సారెడ్డి నారాయణ, పాల్గొన్నారు.



## ఇప్పపువ్వు లడ్డూతో గర్భిణీలకు మేలు

**ఉట్నూర్, నవంబర్ 19 (ప్రభాత సమాచారం)**
ఇప్పపువ్వు లడ్డుతో గర్భిణీలకు మేలు జరుగుతుందని ఎమ్మెల్యే బొజ్జు అన్నారు. జైనూర్ ఏఎంసీ డైరెక్టర్ రాధా భాయి ఉట్నూర్ పట్టణంలో నెలకొల్పిన మోవా లడ్డూల తయారీ, విక్రయ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. మోవా లడ్డులు గర్భిణీలకు మేలు చేస్తాయన్నారు.

## నేడు పత్తి కొనుగోలు బంద్

**ఆదిలాబాద్, నవంబర్ 19 (ప్రభాత సమాచారం)**
నేడు పత్తి కొనుగోలు నిలిపివేయనున్నట్లు జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ అధికారులు బుధవారం తెలిపారు. అమావాస్య సందర్భంగా కొనుగోలు నిలిపివేయడం జరిగిందన్నారు. మళ్లీ 21 నుంచి యథావిధిగా కొనుగోలు నిర్వహించటం జరుగుతుందని పేర్కొన్నారు. రైతులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

# ఆటగాళ్లు క్రీడా స్ఫూర్తి ప్రదర్శించాలి

**ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి**




**ఆసిఫాబాద్, నవంబర్ 19 (ప్రభాత సమాచారం)**
ఆటగాళ్లు క్రీడా స్ఫూర్తి ప్రదర్శించాలని ఎమ్మెల్యే కోవ లక్ష్మి అన్నారు. స్థానిక క్రీడా పాఠశాల ప్రాంగణంలో బుధవారం ఏర్పాటు చేసిన ఆశ్రమ పాఠశాలల క్రీడా పోటీలను ఎమ్మెల్యే కోవ లక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ఆడాలని అన్నారు. ఆసిఫాబాద్, జైనూరు, కాగజ్‌నగర్, మంచిర్యాలలోని ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న క్రీడాకారులకు ఎనిమిది అంశాలలో క్రీడా పోటీలు నిర్వహించారు. ఇందులో దాదాపు 800 మంది క్రీడాకారులు 100 ఎస్కార్ట్, పీడీ, పీఈటీలు పాల్గొని ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేశారు. అంతకు ముందు విద్యార్థులచేత గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో బీజేపీ నాయకుడు అరిగెల నాగేశ్వర్‌రావు, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రమాదేవి, పీఏసీఎస్ చైర్మన్ అలీబీన్ అహ్మద్, ఏసీఎంవోలు ఉద్దవ్, లక్కయ్య, ఏటీడీవోలు శివకృష్ణ, శ్రీనివాస్, సురేష్, శ్రీనివాస్, క్రీడాధికారులు శేషు, జీవరత్నం, మీనారెడ్డి, జీసీడీవో శకుంతల, టీడబ్ల్యూటీయూ నాయకులు కృష్ణరావ్, గోపాల్, రవీందర్, శైలజ, అనంత్, పీడీలు మధు, వెంకటేష్, రవీందర్, సుభాష్, శ్రీనివాస్, విద్యాసాగర్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు

## కోలాంగూడలో వైద్య శిబిరం ఏర్పాటు

**ఆదిలాబాద్, నవంబర్ 19 (ప్రభాత సమాచారం)**
రూరల్ మండలంలోని చిచ్చధారి ఖానాపూర్ సబ్ సెంటర్ పరిధిలోని కోలాంగూడ గ్రామంలో పీ.ఎం. జన్మన్ ఆధ్వర్యంలో బుధవారం వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ సర్ఫరాజ్ గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. ఇందులో ఆరోగ్య కార్యకర్తలు పవర్ ప్రేమసింగ్, సత్యవతి, శైలజ, ఆకాంక్ష ఉన్నారు.

## యువత ఉన్నత విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి

**ఆసిఫాబాద్, నవంబర్ 19 (ప్రభాత సమాచారం)**
యువత ఉన్నత విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్తరంజన్ అన్నారు. బుధవారం కెరమెరి పోలీస్ స్టేషన్ పరండోలి జట్టుకు వాలీబాల్ కిట్ అందజేశారు. వాలీబాల్ పోటీల్లో పరండోలి జట్టు ఉత్తమ ప్రతిభ కనపరిచిందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. క్రీడాకారులను అభినందించారు. కార్యక్రమంలో సీఐ సత్యనారాయణ, ఎస్సై మధుకర్, ఎన్‌హెచ్ఆర్‌సీ జిల్లా చైర్మన్ రమేష్ పాల్గొన్నారు.ల

# ఆన్‌లైన్‌లో మట్కా ముఠాపై టాస్క్ ఫోర్స్ ఉక్కుపాదం..!

**కాగజ్‌నగర్, నవంబర్ 19 (ప్రభాత సమాచారం)**
కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో ఆన్‌లైన్ ద్వారా జరుగుతున్న అక్రమ జూదం (మాట్కా) కార్యకలాపాలపై జిల్లా పోలీసులు తమ ఉక్కుపాదం మోపారు. జిల్లా పోలీస్ టాస్క్‌ఫోర్స్ బృందం బుధవారం నిర్వహించిన మెరుపు దాడిలో ఒక వ్యక్తిని అరెస్ట్ చేసి, అతడి వద్ద నుంచి సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. జిల్లా పోలీస్ టాస్క్‌ఫోర్స్ బృందంకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు ఆసిఫాబాద్ మండలంలోని జెండగూడ, ఎల్లారం గ్రామాలలో ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించారు. దుర్గం సుమంత్ అనే వ్యక్తి జెండగూడ గ్రామవాసి అక్రమంగా ఆన్‌లైన్ మాట్కా ఆట ఆడటం లో ఒక మొబైల్ ఫోన్ మరియు ఒక కేనన్ ప్రింటర్. అరెస్టయిన వ్యక్తి నుండి స్వాధీనం చేసుకున్నరు సామాగ్రిని తదుపరి చర్యల నిమిత్తం ఆసిఫాబాద్ పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. ఎస్పీ కాంతిలాల్ పాటిల్ హెచ్చరిక ఈ సంఘటనపై జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ తీవ్రంగా స్పందించారు. అక్రమ ఆన్‌లైన్ జూదాలను సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. ఆన్‌లైన్ ద్వారా జరుగుతున్న అక్రమ జూదాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించం. ఇలాంటి చర్యలు యువతను తప్పుదోవ పట్టిస్తాయని ఎస్పీ హెచ్చరించారు. అక్రమ కార్యకలాపాలలో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ పాటిల్ గట్టిగా హెచ్చరించారు. అక్రమ కార్యకలాపాల గురించి ఎటువంటి సమాచారం ఉన్నా వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఆయన ప్రజలను కోరారు. ఈ విజయవంతమైన ఆపరేషన్‌లో టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రాణప్రతాప్ పర్యవేక్షణలో సిబ్బంది రాజు కంధూరి, మహ్మూద్, విజయ్, దేవేందర్, సంజీవ్, రమేష్, శేఖర్ పాల్గొన్నారు.





## స్వామి వివేకానందుని యువత ఆదర్శంగా తీసుకోవాలి

**ఆదిలాబాద్, నవంబర్ 19 (ప్రభాత సమాచారం)**
స్వామి వివేకానందున్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ రాజేశ్వర్ రావు అన్నారు. వివేకానంద 164వ జయంతిని పురస్కరించుకుని జాతీయ యువజనుల దినోత్సవం సందర్భంగా శ్రీ రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించే వివేకానందుని జీవితం-సందేశం పై పోటీ పరీక్షల పోస్టర్లను బుధవారం ఆయన చేతుల మీదుగా విడుదల ఆవిష్కరించారు. నేటితరానికి ఆదర్శనియుడైన స్వామి వివేకానంద జీవితం, వారిచ్చిన సందేశాన్ని విద్యార్థులు, యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఆత్మవిశ్వాసంతో, గొప్ప పట్టుదలతో ఉన్నత శిఖరాలను చేరాలని దేశభక్తిని పెంపొందించుకోవాలని అదనపు కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి ప్రధాన కార్యదర్శి కొరెడ్డి లెనిన్, సభ్యులు లంక హన్మండ్లు, గంగ్రత్ సాయి, గణేష్ పాల్గొన్నారు.


## పొగాకు రహిత పాఠశాలల గుర్తింపు



**నేరడిగొండ, నవంబర్ 19 (ప్రభాత సమాచారం)**
మండలంలోని సరస్వతి శిశు మందిర్ పాఠశాలను పొగాకు రహిత పాఠశాలగా గుర్తించడం జరిగిందని జిల్లా పొగాకు నియంత్రణ విభాగం సైకాలజిస్ట్ శ్రీకాంత్ తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ ఆదేశాల మేరకు నిర్వహించిన పొగాకు రహిత యువతకై ప్రచారం 3.0లో భాగంగా బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ధూమపానం, పొగాకు ఉత్పత్తులు వాడకం మూలంగా కేన్సర్ వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. బహిరంగ ప్రదేశాల్లో పొగ తాగడం నేరమన్నారు. కోట్పా చట్టం ప్రకారం మైనర్లకు పొగాకు ఉత్పత్తులు అమ్మడం, కొనిపించడం నేరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఆరోగ్య కార్యక్రమం గితేష్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

**ఉట్నూర్, నవంబర్ 19 (ప్రభాత సమాచారం)**
ఉట్నూర్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్‌లో ఇందిరాగాంధీ 108వ జయంతి వేడుకలను కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బుధవారం ఘనంగా నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. దేశంలో అనేక సంస్కరణలు ఇందిరా గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడే జరిగాయన్నారు.



## బీసీ రిజర్వేషన్ కోసం ఉధృతంగా ఉద్యమిస్తాం

**ఆసిఫాబాద్, నవంబర్ 19 (ప్రభాత సమాచారం)**
బీసీ రిజర్వేషన్ అమలు కోసం కేంద్ర ప్రభుత్వంపై పోరాడాల్సిన కాంగ్రెస్ పార్టీ వెనకడుగు వేసిందని బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ రూపునర్ రమేష్ అన్నారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి బీసీ రిజర్వేషన్ల చట్టానికి ఆమోదం తెలపకుండా బీసీలకు అన్యాయం చేస్తుందని కేంద్రం పై పోరాడాల్సిన రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ వెనుకడుగు వేయడం సిగ్గుచేటన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద ఉదయం 10 గంటలకు రాస్తారోకో నిర్వహించనున్నట్లు ఈ రాస్తారోఖోను, శాంతియుత ధర్నాను జిల్లాలోని బీసీలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు డిసెంబరు ఒకటి నుండి జరిగే పార్లమెంట్ సమావేశాలను వేదికగా చేసుకొని కాంగ్రెస్ పార్టీ కేంద్రంపై పోరాడాలని అన్నారు, కేంద్ర ప్రభుత్వం తక్షణమే రిజర్వేషన్ల చట్టాన్ని పార్లమెంటులో రాజ్యాంగ సవరణ చేసి ఆమోదించాలన్నారు బీసీలతో చెలగాటం ఆడితే ఊరుకునేది లేదని రానున్న రోజుల్లో ఓట్ల ద్వారా బీసీ వ్యతిరేక పార్టీలకు బుద్ధి చెప్తామన్నారు.



## ఘనంగా ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి వేడుకలు



**మందమర్రి, నవంబర్ 19 (ప్రభాత సమాచారం)**
ప్రముఖ స్వాతంత్ర సమర యోధురాలు ఝాన్సీ లక్ష్మీ బాయి జయంతి వేడుకలను పట్టణంలో రిటైర్డ్ ఆర్మీ జవాన్, సింగరేణి ఎస్అండ్ పిని ఉద్యోగి రాజేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాలలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఝాన్సీ లక్ష్మీబాయి చిత్రపటానికి పూలమాల నివాళులర్పించారు. అనంతరం కేకును కట్ చేసి విద్యార్థులకి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె.పురుషోత్తం మాట్లాడుతూ... ఝాన్సీ లక్ష్మీబాయి వారణాసిలో జన్మించిన ఆమె భారత స్వాతంత్ర పోరాటంలో ముఖ్యమైన నాయకురాలని, చిన్నతనం నుంచి గుర్రపు స్వారీ కత్తి యుద్ధం నేర్చుకుని 1857 బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన భారత తిరుగుబాటులో ఆమె కీలక పాత్ర పోషించి ధైర్యానికి దేశభక్తికి ప్రతీకగా నిలిచారని ఆమె సేవలను కొనియాడారు. ఝాన్సీరాణి చిన్నతనం నుండి దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి 1858 జూన్‌లో వీర మరణం పొందారని అన్నారు. భారత దేశ చరిత్రలో ఒక వీరవనితగా స్వాతంత్ర సమరయోధురాలిగా గౌరవించబడిందని ఆమె ధైర్యం దృఢ సంకల్పం నేటికీ అనేక మందికి ప్రేరణ నిస్తాయని, విద్యార్థులు పాఠశాల స్థాయి నుండి దేశభక్తిని పెంపొందించు కోవడంతో పాటు స్వాతంత్ర సమర యోధులను స్మరించు కోవలసిన అవసరం ఉందన్నారు. అనంతరం రాజేష్ రాజేష్ ఫీహ్వల్ మాట్లాడుతూ విద్యార్థుల్లో పాఠశాల స్థాయి నుండే దేశభక్తి భావాన్ని పెంపొందించే లక్ష్యం తో స్వతంత్ర సమరయోధులు, మహనీయుల జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎం జీవన్, దేవమ్మ, అనుపమ, రూపాలత, ఆశాజ్యోతి, రవీందర్,పాల్గొన్నారు.

## ఝాన్సీ లక్ష్మీబాయిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలి

**తాండూర్, నవంబర్ 19 (ప్రభాత సమాచారం)**
ఝాన్సీ లక్ష్మీబాయిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని తాండూర్ శ్రీనివాస్, మల్లేశం కోరారు. ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు వీర వనిత చరిత్రను తెలుసుకోవాలని,చరవాణికి దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఉన్నత లక్ష్యం వైపు అడుగులు వేయాలన్నారు.



## విద్యార్థి మృతిపై విచారణ జరపాలి

**నిర్మల్, నవంబర్ 19 (ప్రభాత సమాచారం)**
ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ జెడ్ పి ఎస్ ఎస్ పాఠశాలలో గత 15 రోజుల క్రితం అకారణంగా విద్యార్థికి టీసి ఇవ్వడంతో విద్యార్థి మనస్థాపానికి గురై చనిపోవడం జరిగింది కానీ ఇప్పటివరకు ఆ ప్రధానోపాధ్యాయునిపై చర్యలు తీసుకోకపోవడంపై పలు అనుమానాలకు దారి తీస్తుందని, విద్యార్థి మృతికి కారణమైన ప్రధానోపాధ్యాయంపై విద్యాశాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ప్రధాన ఉపాధ్యాయుని విధుల నుంచి తొలగించాలని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం విధుల పట్ల నిర్లక్ష్యం వహించి విద్యార్థి మృతికి కారణమైన ప్రధానోపాధ్యాయుని కోరుతున్నాం విధుల నుంచి తొలగించాలని విద్యార్థి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో కార్తీక్ రాహుల్ విశాల్ ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు చేస్తే కఠిన చర్యలు


**నిర్మల్, నవంబర్ 19 (ప్రభాత సమాచారం)**
జిల్లా ఎస్పీ జానకి షర్మిల సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇతరుల మనోభావాలను దెబ్బతీసేలా దుష్ప్రచారం చేసేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సోషల్ మీడియాను బాధ్యతగా వినియోగించుకోవాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే పోస్టులపై వెంటనే డయల్ 100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు.





# ఇందిరమ్మ చీరలు ప్రతీ మహిళకు అందాలి

వీడియోకాన్ఫరెన్సులో సీఎం రేవంత్ రెడ్డి





**మంచిర్యాల, నవంబర్ 19 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వం మహిళల అభివృద్ధి, సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఇందులో భాగంగా ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొని అందిస్తున్న ఇందిరమ్మ చీరలు ప్రతి మహిళకు అందేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయం నుండి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ప్రతి మహిళకు ఏకరూప చీరల పంపిణీ పై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, గ్రామీణ అభివృద్ధి అధికారులు, సెర్ప్ అధికారులు, జిల్లా, మండల మహిళా సమాఖ్య ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ప్రతి మహిళకు చీర అందేలా అధికార యంత్రాంగం సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వం మహిళలు ఆర్థిక స్వావలంబన పొందేందుకు మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెట్రోల్ బంకులు నడిపించేలా ప్రోత్సహిస్తుందని, మరిన్ని మహిళా సంఘాలు ఈ అవకాశాన్ని వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. మహిళల గౌరవం పెంచే విధంగా స్వయం సహాయక సంఘాల సభ్యులకే కాకుండా రేషన్ కార్డుదారులందరికీ చీరలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. వడ్డీ లేని రుణాలు అందిస్తూ మహిళల ఆర్థిక అభివృద్ధికి చేయూత అందించడం జరుగుతుందని, మహిళా సంఘాలకు బస్సులు అందిస్తూ వారిని ప్రోత్సహిస్తుందని తెలిపారు. వ్యాపారం చేయడానికి వెసులుబాటు ఉన్న ప్రతి రంగంలో మహిళలకు అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. పెట్రోల్ బంకులు, సోలార్ పవర్ ప్లాంట్లు, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ, ఇందిరమ్మ క్యాంటీన్లు, ఇందిరా మహిళా శక్తి బజార్లు మహిళల ఆధ్వర్యంలో ఏర్పాటు, రాష్ట్ర, జాతీయస్థాయిలో మహిళల ద్వారా ఉత్పత్తులను ప్రోత్సహించడం జరుగుతుందని, కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా, ఆడబిడ్డల అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ఇందిరాగాంధీ 108వ జయంతి సందర్భంగా రాష్ట్రంలోని మహిళలకు చీరలు అందించడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గాల వారీగా అధికారులను నియమించి స్థానిక ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో విడతల వారీగా మహిళలకు చీరలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, "మహిళల ఉన్నతి - తెలంగాణ ప్రగతి" నినాదంతో చీరల పంపిణీ జరుగుతుందని తెలిపారు. చీరల పంపిణీ సమయంలో ముఖ గుర్తింపు, ఆధార్ తీసుకోవాలని, సి పెక్ సర్వే వివరాల ఆధారంగా పంపిణీ జరపాలని తెలిపారు. మున్సిపాలిటీలు, పట్టణ ప్రాంతాలలో మార్చి నుండి 35 లక్షల చీరలు, గ్రామీణ ప్రాంతాలలో ఈనెల 19 నుండి డిసెంబర్ 9వ తేదీ వరకు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమ నిర్వహణ సమయంలో అన్ని స్థాయిల ప్రజాప్రతినిధులకు సమాచారం అందించాలని, కార్యక్రమం సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాష్ట్ర మంత్రి సీతక్క మాట్లాడుతూ ఇందిరమ్మ స్ఫూర్తితో ఉక్కు సంకల్పంతో ఎదిగేందుకు ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని, ప్రతి మహిళ ఎదగడానికి ప్రభుత్వం వడ్డీలేని రుణాలు అందించడం జరుగుతుందని తెలిపారు. సెర్ప్ సిఈఓ దివ్య దేవరాజన్ మాట్లాడుతూ కార్యచరణ ప్రకారంగా చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని, మొదటి విడతలోగ్రామీణ ప్రాంతాలలో 65 లక్షల చీరలు అందించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాస్థాయి మహిళా సమాఖ్యల ఆధ్వర్యంలో సుమారు 50 డిజైన్స్ నుండి చీరలను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని చెన్నూర్ మండలం కిష్టంపేటలోని రైతు వేదిక నుండి రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్ హాజరుకాగా జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి అదనపు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి అంజయ్య, ఏపిఎంలు, డిపిఎంలు, మండల సమాఖ్య అధ్యక్షులు, సంబంధిత అధికారులు హాజరయ్యారు.



# టీచర్ డిప్యూటేషన్‌ను రద్దు చేయాలి

**కాసిపేట, నవంబర్ 19 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలోని లంబాడితండా(ఎస్) మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు ప్రవళిక డిప్యూటేషన్ పై వేరే పాఠశాలకు పంపడాన్ని నిరసిస్తూ, వెంటనే డిప్యూటేషన్ ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలలో బంద్ పాటించారు. ఈ మేరకు బుధవారం పాఠశాల హెచ్ఎంకు వినతిపత్రం అందించారు. అనంతరం నిరసన వ్యక్తం చేసి పాఠశాలను బంద్ చేయించారు. పాఠశాలలో ముగ్గురు ఉపాధ్యాయులు ఉండగా ఒక ఉపాధ్యాయురాలని కాసిపేటకు డిప్యూటేషన్ పై పంపడం సరైంది కాదన్నారు. ఒకటి నుంచి ఐదో తరగతి వరకు కేవలం ఇద్దరు ఉపాధ్యాయులు ఎలా బోధిస్తారని, విద్యార్థుల చదువుల దృష్ట్యా వెంటనే డిప్యూటేషన్ పై పంపిన టీచర్ డిప్యూటేషన్ రద్దు చేసి ఎప్పటిలాగే లంబాడితండాలో నియమించాలని డిమాండ్ చేశారు. డిప్యూటేషన్ రద్దు చేయాలని, అప్పుడి వరకు పాఠశాలకు రామంటూ నినాదాలు చేశారు. ఇదిలా ఉండగా పాఠశాలలో మొత్తం 49 మంది విద్యార్థులు ఉండగా నిబంధనల ప్రకారం ఇద్దరి ఉపాధ్యాయులు అవసరం ఉందని, ఇక్కడ ముగ్గురు ఉన్నారని, ఎక్కువ మంది విద్యార్థులు ఉన్న ఇతర పాఠశాలకు ఒక టీచర్ ను డిప్యూటేషన్ ఇచ్చినట్లు అధికారులు తెలుపుతున్నారు.

# ఝాన్సీ లక్ష్మీబాయిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలి

**తాండూర్, నవంబర్ 19 (ప్రభాత సమాచారం)**
ఝాన్సీ లక్ష్మీబాయిని విద్యార్థులుఆదర్శంగా తీసుకోవాలని మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్, మండల విద్యాధికారి మల్లేశం కోరారు. ఝాన్సీ లక్ష్మీబాయి 197వ జయంతి గా నారీ యువశక్తి ఫోరం ప్రధాన కార్యదర్శి చిలుముల శ్రీకృష్ణదేవరాయలు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన బహుమతుల ప్రధానోత్సవంలో వారు మాట్లాడారు. విద్యార్థులు ఝాన్సీ లక్ష్మీబాయి చరిత్రను తెలుసుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యం వైపు అడుగులు వేయాలని సూచించారు. ఈ సందర్భంగా జడ్పీహెచ్ఎస్ తంగళ్ళపల్లి పాఠశాలలో హై స్కూల్ విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాస పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు. 'డిజిటల్ యుగంలో మహిళ రక్షణ 'అనే ఉపన్యాసం అంశంలో ప్రథమ బహుమతి పొందిన సీహెచ్ అంజనశ్రీ , ద్వితీయ బహుమతి ఫర్హాన, తృతీయ బహుమతి బి సంజన పొందారు. 'ఆధునిక భారతదేశంలో మహిళల పాత్ర' అనే వ్యాసరచన అంశంలో ప్రథమ బహుమతి తేజస్విని , ద్వితీయ బహుమతి సిహెచ్ గురుప్రియ, తృతీయ బహుమతి శ్రీజ గెలుపొందారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సుష్మ, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ఎస్వో కవిత, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు



సూరం రవీందర్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు చిలువేరు శేషగిరి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎల్క రాంచందర్, ఉపాధ్యాయులు జి ప్రకాష్, జి మీనా, పి స్వప్న, అశోక్, సాంబమూర్తి, శ్రీకాంత్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి



**తాండూర్, నవంబర్ 19 (ప్రభాత సమాచారం)**
రోడ్డు భద్రత నియమాలపై అవగాహన పెంచుకుని ప్రతి ఒక్క రూ నిబంధనలు పాటించాలని తాండూర్ ఏఎస్సై ఉస్మాన్ అలీ అన్నారు. పోలీసుల ఆధ్వర్యంలో కళాజాత బృందం సభ్యులు బుధవారం తాండూర్ ఐబీలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ సురక్షిత ప్రయాణం చేయాలని సూచించారు. రహదారుల భద్రత అనేది ఒకరి బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం, వేగ పరిమితులకు లోబడి డ్రైవింగ్ చేయడం, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం, మద్యం సేవించి వాహనం నడపరాదని అన్నారు. డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్ మాట్లాడవద్దని కళాజాత సభ్యులు పాటలు, నృత్య రూపకంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కళాజాత బృందం టీం లీడర్ సల్లూరి కిష్టయ్య, సభ్యులు కొప్పర్తి సురేందర్, బీర్పూర్ శ్రీనివాస్, కొప్పర్తి రవీందర్, కుమ్మరి శ్రావణ్ కుమార్, గొల్లపల్లి శిరీష, వావిలాల నాగలక్ష్మి, కాసిపేట సంతోష్, లింగంపల్లి రాజేష్ పాల్గొన్నారు.

## స్కూటీని ఢీకొన్న లారీ..
# తప్పిన పెను ప్రమాదం..!

**నేరడిగొండ, నవంబర్ 19 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండల కేంద్రానికి సమీపంలో బుధవారం ఓ దాబా హెటల్ వద్ద ఆగి ఉన్న స్కూటీని లారీ ఢీకొన్న ఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. దాబా దగ్గర ఆగి ఉన్న లారీ అనుకోకుండా దానికి అదే వెళ్లి దాబా దగ్గర ఆగి ఉన్న స్కూటీని ఢీకొని అక్కడే లారీ ఆగిపోయింది. లారీ స్కూటీ మీదికి వెళ్లడంతో స్కూటీ నుజ్జు నుజ్జు అయిందని, దాబాలోకి లారీ దూసుకెళ్లి ఉంటే పెను ప్రమాదం సంభవించి ఉండేదని స్థానికులు పేర్కొంటున్నారు.





## నిండుకుండలా మారిన ఎల్లంపల్లి ప్రాజెక్టు

**మంచిర్యాల, నవంబర్ 19 (ప్రభాత సమాచారం)**
హాజీపూర్ మండలంలోని శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు జలకళ సంతరించుకుంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 148 మీటర్లు కాగా.. నీటి నిల్వ సామర్థ్యం 20.1754 టీఎంసీలకు ప్రస్తుతం అంతే మేర నీటితో నిండుకుండలా మారింది. ఎగువ ప్రాంతాల నుంచి 16936 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుండగా అధికారులు 3 గేట్లు ఎత్తి అదే మొత్తంలో నీటిని దిగువకు విడుదల చేశారు.

## పాఠశాలల సమయాన్ని తగ్గించాలని వినతి



**ఆసిఫాబాద్, నవంబర్ 19 (ప్రభాత సమాచారం)**
చలి తీవ్రత ఎక్కువ ఉన్నందున పాఠశాలల సమయాన్ని తగ్గించాలని డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు పురుషోత్తం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బుధవారం రెబ్బెన ఎంఈవో కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజే శారు. అనంతరం వటు మాట్లాడుతూ.. రోజురోజుకు చలి తీవ్రత పెరుగుతుండడంతో పాఠశాల సమయాన్ని ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు కొనసాగించాలని కోరారు.

## ఇందిరా గాంధీ జయంతి వేడుకలు




**ఉట్నూర్, నవంబర్ 19 (ప్రభాత సమాచారం)**
ఉట్నూర్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్‌లో ఇందిరాగాంధీ 108వ జయంతి వేడుకలను కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బుధవారం ఘనంగా నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. దేశంలో అనేక సంస్కరణలు ఇందిరా గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడే జరిగాయన్నారు.

## దేశానికి ఆదర్శం ఇందిరమ్మ నాయకత్వం

**ఖానాపూర్, నవంబర్ 19 (ప్రభాత సమాచారం)**
దేశానికి ఇందిరమ్మ నాయకత్వం ఆదర్శనీయమని ఆమె పాలనలోనే మహిళలకు, బడుగు బలహీనులకు సమన్యాయం జరిగిందని ఖానాపూర్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్ అన్నారు. ఇందిరాగాంధీ జయంతి ఉత్సవాలు ఖానాపూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నేతలు ఆత్మ చైర్మన్ తోట సత్యం, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం, అంకం రాజేందర్, మాజీ వైస్ చైర్మన్ కావలి సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా చీరల పంపిణీ చేయాలి



**ఆసిఫాబాద్, నవంబర్ 19 (ప్రభాత సమాచారం)**
మహిళల ఉన్నతి, తెలంగాణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా ఎంపీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజాప్రతినిధుల సమన్వయంతో చీరల పంపిణీ కార్యక్రమం పారదర్శకంగా నిర్వహిస్తామని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయం నుంచి ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా బుధవారం ఏకరూప చీరల పంపిణీపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు అనసూయ, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావు, సెర్ప్ సీఈవో దివ్యదేవరాజనలతో కలిసి కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, గ్రామీణాభివృద్ధి అధికారులు, సెర్ప్ అధికారులు, జిల్లా, మండల మహిళా సమాఖ్య ప్రతినిదులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఈ నెల 19 నుంచి డిసెంబరు 9 వరకు గ్రామీణ ప్రాంతాల్లో 18 ఏళ్ల వయస్సు నిండిన ప్రతీమహిళకు పారదర్శకంగా చీరల పంపిణీ చేయాలని తెలిపారు. పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజాప్రతినిధులను ఆహ్వానించి పండగ వాతావరణంలో చీరల పంపిణీ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ సముదాయంలోని వీసీ హాల్ నుంచి కలెక్టర్ వెంకటేష్ దోత్రే, అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, డేవిడ్, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధశుక్లా, గ్రామీణాభివృద్ధి అధికారులు, జిల్లా మండల సమాక్య సభ్యులు, ఐకేపీ ఏపీఎంలు, డీపీఎంలతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు ఇప్పటి వరకు 35,758 ఏకరూప చీరలు వచ్చాయని చెప్పారు. డిసెంబరు 9 వరకు ఇందిరమ్మ జయంతి సందర్భంగా మహిళల ఉన్నతి, తెలంగాణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా ఎంపీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజాప్రతినిధుల సమన్వయంతో చీరల పంపిణీ కార్యక్రమం పారదర్శకంగా నిర్వహిస్తామని తెలిపారు. నియోజక వర్గానికి నోడల్ అధికారిగా కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్, ఆసిఫాబాద్ నియోజకవర్గానికి నోడల్ అధికారిగా ఆర్డీవో వ్యవహరిస్తారని చెప్పారు. ప్రతి మండలానికి ప్రత్యేకాధికారుల ద్వారా గ్రామ సమాక్య సభ్యుల భాగస్వామ్యంతో చీరల పంపిణీ చేపడుతామన్నారు. సమావేశంలో జిల్లా మహిళా సమాఖ్య గౌరవ అధ్యక్షురాలు శ్రీదేవి పాల్గొన్నారు.

### ఆత్మహత్య చేసుకునేలా ప్రేరేపించిన

# హెచ్‌ఎంపై చర్యలు తీసుకోవాలి



**నిర్మల్, నవంబర్ 19 (ప్రభాత సమాచారం)**
ఖానాపూర్ మండలం మస్కాపూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 9వ తరగతి విద్యార్థి ఆత్మహత్య చేసుకునేలా ప్రేరేపించిన హెచ్‌ఎం, ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి తల్లి గంగామణి బుధవారం డీఈఓకు వినతి పత్రం అందజేశారు. బీర్నంది గ్రామానికి చెందిన విద్యార్థి వసతి గృహంలో లైంగిక వేధింపులకు పాల్పడుతున్నాడని ఆరోపణలతో టీసీ ఇచ్చారని, దీనిపై వార్త ప్రచురితం కావడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. బెయిల్‌పై ఇంటికి వచ్చిన విద్యార్థి అవమానం భరించలేక ఆత్మహత్యకు పాల్పడ్డాడని, ఈ సున్నితమైన విషయాన్ని ప్రచారం చేసి ఆత్మహత్యకు కారకులైన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని తల్లి డిమాండ్ చేశారు.

# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

**ఆసిఫాబాద్, నవంబర్ 19 (ప్రభాత సమాచారం)**
నిరుపేదల కోసం ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పనులన లబ్ధిదారులు వేగవేంతంగా పూర్తి చేసేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి బుధవారం మండల పరిషత్ అధికారులు, ఎంపీవోలు, ఏపీవోలు, గృహ నిర్మాణ శాఖ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు. ప్రధాన మంత్రి జన్ మన్ పథకం కింద పీవీటీజీలకు మంజూరు చేసిన ఇళ్ల పనులను వంద శాతం ప్రారంభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం ఇందరిమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇసుకను ఉచితంగా అందిస్తుందని చెప్పారు. సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని లబ్ధిదారులు ఇసుకను వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని




తెలిపారు. ఇంటి పనులకు వంద శాతం వసూలు చేసిన గ్రామ పంచాయతీ ఖాతాల్లో జమ చేయాలని, ఇళ్ల యజమానులకు డిమాండ్ నోటీసులు జారీ చేసి ఇంటి పన్నులు వసూలు చేయాలని సూచించారు. సెర్ప్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఏకరూప చీరల పంపిణీకి కార్యచరణ రూపొందించాలని సూచించారు. ఉపాధి హామీ పథకంలో కూలీలకు పనులు కల్పించేందుకు పని ప్రదేశాలను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేసి అభివృద్ధి పనులను పూర్తి చేయాలని సూచించారు. సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దత్తారావు, జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతి, గృహ నిర్మాణ శాఖ పీడీ ప్రకాష్‌రావు తదితరులు పాల్గొన్నారు.



## కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**నిర్మల్, నవంబర్ 19 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ రూరల్ మండలం రత్నాపూర్ కాండ్లి, సోన్ మండలం గంజాల్, జాఫ్రాపూర్ గ్రామాల్లో సన్నరకం వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ప్రారంభించారు. రైతుల సౌకర్యార్థం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ కేంద్రాలను వినియోగించుకోవాలని ఎఫ్ఎస్సీఎస్ చైర్మన్ ధర్మాజీగారి రాజేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ రామ్ రెడ్డి సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని తెలిపారు. రైతులు దళారుల బారిన పడి మోసపోకుండా, కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని వారు రైతులకు విజ్ఞప్తి చేశారు.

## విద్యుత్ చౌర్యం కేసులో నిందితుడికి జరిమానా

**ముథోల్, నవంబర్ 19 (ప్రభాత సమాచారం)**
తానూరు మండలం మసల్గా గ్రామంలో విద్యుత్ చౌర్యానికి పాల్పడిన షేక్ అహ్మద్ అనే వ్యక్తికి నిర్మల్ ప్రధాన న్యాయస్థానం బుధవారం రూ. 58,122 జరిమానా విధించింది. ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ ప్రభాకర్ వివరాల ప్రకారం, జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీవాణి ఈ తీర్పు వెలువరించారు. ఈ కేసులో నిందితుడు విద్యుత్ ను దొంగిలించినట్లు నిర్ధారణ అయింది.

# అంబరాన్నంటిన కార్తీక దీపోత్సవ వేడుకలు





**ఆసిఫాబాద్, నవంబర్ 19 (ప్రభాత సమాచారం)** జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే కోవలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక దీపోత్సవం మహోత్సవ వేడుకలు కన్నుల పండుగగా జరిగింది. లక్షట్ పేటకు చెందిన ప్రణవ్ శర్మ ఆధ్వర్యంలో 18 మంది వేద పండితులు ప్రత్యేక శివలింగార్చన గణపతి పూజ చేయడంతో పాటు దీపార్చన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. పూజలో ఎమ్మెల్యే కోవలక్ష్మి, కుటుంబ సభ్యులతో కలసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం కార్తీకదీపోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా ప్రజల సంక్షేమమే లక్ష్యమని వివరించారు.



## విద్యార్థులకు గుణాత్మకమైన విద్య అందించాలి

### ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి యువరాజ్ మర్మాట్

**నార్నూర్, నవంబర్ 19 (ప్రభాత సమాచారం)** ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు గుణాత్మకమైన విద్యనందించాలని సమగ్ర గిరిజన సంక్షేమ శాఖ ఇన్‌చార్జి ప్రాజెక్ట్ అధికారి యువరాజ్ మర్మాట్ ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం ఆదిలాబాద్ జిల్లా నార్నూర్, తాడిహత్నూర్ ఆశ్రమ పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించారు. రికార్డులు, తరగతి గదులు, పరిసరాలు పరిశీలించారు. వంటశాలలో వంటకాలు పరిశీలించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ విద్యారంగ బలోపేతం దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని, విద్యార్థులు ఇబ్బంది పడకుండా సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్య అందిస్తుందన్నారు. మెనూ పాటిస్తూ పోషక విలువలతో కూడిన భోజనం వడ్డించాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సబ్జెక్టుల వారీగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన చేయాలని సూచించారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అనంతరం కాటన్ మిల్లును సందర్శించారు. పత్తి తేమశాతంపై ఆరా తీశారు. రైతులకు ఇబ్బంది పెట్టకుండా కొనుగోలు చేయాలని సూచించారు. స్థానిక తహసీల్ కార్యాలయాన్ని సందర్శించారు.

## వ్యూస్ కోసం చూస్తే కేసులో ఇరుక్కుంటారు



**ముథోల్, నవంబర్ 19 (ప్రభాత సమాచారం)** సోషల్ మీడియాలో వ్యూస్ కోసం ఇబ్బందులను కలిగించే వీడియోలు పోస్ట్ చేస్తే కేసుల్లో ఇరుక్కుంటారని నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల అన్నారు. బుధవారం జిల్లా ఎస్పీ జానకి షర్మిల బాసరను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించి ఎస్పీ మాట్లాడుతూ.. సోషల్ మీడియాలో వచ్చే వీడియోలను నమ్మవద్దనీ, షేర్ చేయొద్దని, సోషల్ మీడియాలో వచ్చే రూమర్స్ పట్టించుకోవద్దన్నారు. ప్రతి ఒక్కరు సమయంనం పాటించి బాసర ప్రశాంతతను కాపాడాలని సూచించారు. అనవసరంగా యువత తమ లైఫ్‌ను స్పాయిల్ చేసుకోవద్దని ఎస్పీ కోరారు. రెండు రోజుల క్రితం జరిగిన ఘటనలపై ఇరువు వర్గాలపై నాలుగు కేసులు నమోదు చేశామని ఎస్పీ జానకి షర్మిల పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో బైంసా అదనపు ఎస్పీ అవినాష్ కుమార్, ముథోల్ సిఐ మల్లేష్, బాసర ఎస్ఐ శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కేరళ లక్కీడ్రా పేరుతో భారీ మాసం

**మందమర్రి, నవంబర్ 19 (ప్రభాత సమాచారం)** కేరళ లక్కీ డ్రా పేరుతో సైబర్ మోసానికి గురైనట్లు మందమర్రి ఎస్సై రాజశేఖర్ తెలిపారు. యూట్యూబ్‌లో లక్కీ డ్రా వీడియో చూసి రూ. 20తో లాటరీ టికెట్ కొన్నాడు. ఐదు లక్షలు గెలుచుకున్నట్లు మెసేజ్ రావడంతో, డబ్బులు పొందడానికి ఫీజు చెల్లించాలనే సూచనతో బాధితుడు రూ. 56,299 చెల్లించి మోసపోయాడు. దీనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెల్లడించారు.

## సమాజ భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం



**కుభీర్, నవంబర్ 19 (ప్రభాత సమాచారం)** కుభీర్ మండలం నిఘ్వ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గ్రామీణ సపోర్ట్ ఫౌండేషన్ చైర్మన్ కదారి నరేష్ రూ.10 వేలు విలువ చేసే టై,బెల్ట్, ఐడీకార్డులను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి ఆర్. విజయ్ కుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఎన్జీవోలు, ప్రజల భాగస్వామ్యం కీలకమని, సమాజ భాగస్వామ్యంతోనే పాఠశాలలు బలోపేతం అవుతాయని అన్నారు. సహకారం అందిస్తున్న ఎన్జీవోల పాత్ర అభినందించదగినదని పేర్కొన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు నాంపల్లి నాగభూషణ్, తపస్ జిల్లా గౌరవ అధ్యక్షులు జిలకరి రాజేశ్వర్, హెచ్ ఎం స్వరూప, ఉపాధ్యాయులు ప్రవళిక, సంధ్యారాణి పాల్గొన్నారు.

## గంజాయి విక్రయ కేసులో ఇద్దరు అరెస్టు



**తాండూర్, నవంబర్ 19 (ప్రభాత సమాచారం)** మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం మాదారం పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినామని తాండూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ దేవయ్య తెలిపారు. గోలేటి ప్రాంతానికి చెందిన అడ్డూరి జగన్, జంగంపల్లి ప్రశాంత్ అనే ఇద్దరు యువకులు మాదారం వన్ ఇంక్లైన్ సమీపంలో గంజాయి తీసుకు వస్తున్నట్లు సమాచారం వచ్చిందన్నారు. వెంటనే మాదారం ఎస్సై సౌజన్య సిబ్బందితో కలిసి అక్కడికి వెళ్లి ఆ ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగా వారి నుంచి 120 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకొన్నామని వివరించారు. ఇద్దరిపై కేసు నమోదు చేసి అరెస్టు చేశామని వెల్లడించారు. ఎక్కడైనా గంజాయి విక్రయిస్తున్నట్లు సమాచారం అందితే వెంటనే తమకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని సీఐ తెలిపారు.

## ముగ్గురిపై పోక్సో కేసు నమోదు

**ఆదిలాబాద్, నవంబర్ 19 (ప్రభాత సమాచారం)** మావల పోలీసు స్టేషన్ పరిధిలోని ఓ కాలనీకి చెందిన 15 ఏళ్ల బాలికపై గత కొన్ని నెలలుగా ముగ్గురు యువకులు అత్యాచారానికి పాల్పడ్డారు. మాయ మాటలు చెప్పి ముగ్గురు యువకులు బాలికపై లైంగిక దాడి చేశారు. ఈ విషయమై బాలిక బుధవారం మావల పోలీసులకు ఫిర్యాదు చేయటంతో కేసు నమోదు చేసినట్లు సమాచారం. బాలికకు భరోసా కేంద్రంలో కౌన్సెలింగ్.. రిమ్స్ వైద్య పరీక్షలు నిర్వహించారు. నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు.



## పారిశుధ్య పనులను ఎప్పటికప్పుడు చేపట్టాలి

**జైపూర్, నవంబర్ 19 (ప్రభాత సమాచారం)** గ్రామాల్లో పారిశుధ్య పనులను ఎప్పటికప్పుడు చేపట్టాలని జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్‌రావు పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. రికార్డులను పరిశీలించారు. అందుబాటులో ఉన్న పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మల్టీ పర్పసర్ వర్కర్లను వార్డుల వారీగా విభజించి తడి, పొడి చెత్తను సేకరించాలన్నారు. గ్రామాల్లోని వీధుల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు లే కుండా చూడాలని, సెగ్రిగేషన్‌షెడ్డులో వర్మీ కంపోస్టు తయారు చేయాల న్నారు. ఇంటి పన్నుల వసూళ్లలో మండలం 29 శాతం ఉన్నందున ఈ నె ల 25లోగా వంద శాతం పన్నులను వసూలు చేయాలని లేకుంటే తగు చర్యలుతీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో శ్రీపతి బాపురావు , కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఎన్జీపిపి గ్రీన్ ఎనర్జీతో సింగరేణి సంస్థ కీలక ఒప్పందం

**మంచిర్యాల, నవంబర్ 19 (ప్రభాత సమాచారం)** సింగరేణి సంస్థ పునరుత్పాదక ఇంధన రంగంలో భారీగా విద్యుత్ ప్రాజెక్టులను చేపట్టనుంది. ఇందులో భాగంగా గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టు నిర్మాణం, విద్యుత్ అమ్మకంలో సహకారం కోసం ఎన్టీపీపీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్‌తో కీలక ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందం హైదరాబాద్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో సింగరేణి సిఎండి బలరాం, డైరెక్టర్లు, ఎన్జీఈఎల్ ఉన్నతాధికారులు మౌర్య, బీమల్ గోపాల చారి పాల్గొన్నారు. ఈ ఒప్పందం ద్వారా సింగరేణి సంస్థ పునరుత్పాదక ఇంధన రంగంలో తన కార్యకలాపాలను విస్తరించనుంది.



# ఒకప్పుడు ఇలా ఆలోచించలేదు..




తన 18 ఏళ్ల కెరీర్ గురించి తాజాగా ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు నటి దీపికా పదుకొణె 'ఓం శాంతి ఓం' నుంచి 'కల్కి 2898 ఏడీ' వరకూ ఎన్నో బ్లాక్‌బస్టర్‌లలో నటించిన దీపికా.. కొన్నిసార్లు స్క్రిప్ట్ ఎంపికల్లో తప్పులు చేసినట్లు వెల్లడించారు. ఈ ఎంపికలపై విచారం వ్యక్తం చేశారు." రెమ్యూనరేషన్ ముఖ్యం కాదు. దీనికి విరుద్ధమైన వాస్తవాలు కూడా ఉంటాయి. కొన్ని ప్రాజెక్ట్‌లు కమర్షియల్‌గా హిట్ కాకపోవచ్చు.. అవి పెద్ద సినిమాలు కూడా కాకపోవచ్చు. కానీ, నేను ఆ వ్యక్తులను ఆ కథలోని సందేశాన్ని నమ్మి వాటిని అంగీకరిస్తాను. దానికోసం నిలబడతాను. గతంలో ఇంత స్పష్టంగా ఆలోచించలేకపోయాను. ఇప్పుడు ప్రతి విషయాన్ని క్షుణంగా పరిశీలిస్తున్నా. కొన్నిసార్లు వెనక్కి తిరిగి చూసుకున్నప్పుడు 'అప్పుడు ఏం ఆలోచించాను' అని అనిపిస్తుంది. బహుశా 10 సంవత్సరాల తర్వాత నేను ప్రస్తుతం ఎంపిక చేసుకున్న వాటి విషయంలోనూ ఇలానే ప్రశ్నించుకుంటానేమో.. ఎందుకంటే ఇదంతా నేర్చుకోవడంలో భాగం" అని చెప్పారు.ఇక ప్రస్తుతం దీపికా రెండు భారీ సినిమాల్లో నటిస్తున్నారు. షారుక్ సరసన 'కింగ్'తో అలరించనున్నారు. సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వంలో యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఇది రానుంది. సుహానా ఖాన్, అభిషేక్ బచ్చన్, రాణీముఖర్జీ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. వచ్చే ఏడాది వేసవిలో ఇది విడుదల కానుంది. దీనితో పాటు అల్లు అర్జున్ అట్లీ దర్శకత్వంలో రానున్న చిత్రంలోనూ దీపికా నటిస్తున్నారు.

# నాకు లవ్‌స్టోరీ సినిమాలంటే పిచ్చి ఇష్టం



"ఒక నటుడిగా, ప్రేక్షకుడిగా నాకు లవ్‌స్టోరీ సినిమాలంటే పిచ్చి ఇష్టం. కోవిడ్ తర్వాత అందరూ యాక్షన్, సినిమాటిక్ యూనివర్స్, కొత్త వరల్డ్ నేపథ్యంలో వచ్చే సినిమాలకే ప్రేక్షకుల ఆదరణ ఉంటుందని చెప్పారు. కానీ ప్రేమకథలు థియేటర్స్‌లోకి వస్తే, విజయాలు సాధిస్తాయని ఇటీవల మరోసారి ప్రూవ్ అయ్యింది. లవ్‌స్టోరీస్ టైమ్‌లెస్" అని చెప్పారు నాగచైతన్య. ప్రియదర్శి, ఆనంది జంటగా, సుమ కనకాల కీలక పాత్రలో నటించిన చిత్రం 'ప్రేమంటే..'. నవనీత్ శ్రీరామ్ దర్శకత్వంలో రానా సమర్పణలో పుస్కూర్ రామ్మోహన్ రావు, జాన్వీ నారంగ్ నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 21న విడుదల కానుంది. ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు నాగచైతన్య, దర్శకుడు శేఖర్ కమ్ముల ముఖ్య అతిథులుగా హాజరై, బిగ్ టికెట్‌ను లాంచ్ చేశారు. తొలి టికెట్‌ను రూ.లక్షా పదహారువేల నూటపదహార్లకు కడివేలు సాయి కొనుగోలు చేశారు. నాగచైతన్య మాట్లాడుతూ– "ఇండస్ట్రీలో ఉన్న విలక్షణ నటుల్లో ప్రియదర్శి ఒకరు. స్మాల్, బిగ్ బడ్జెట్ చిత్రాలు.. హారర్, కామెడీ, యాక్షన్ , లీడ్ యాక్టర్, హీరో... ఇలా తను ఒక మంచి కెరీర్‌ను బిల్డ్ చేసుకున్నాడు. నవనీత్ ఓ ఫ్రెష్ లవ్‌స్టోరీతో ఆడియన్స్ ముందుకు వస్తున్నందుకు హ్యాపీగా ఉంది. సుమగారు యాక్ట్ చేయడం ఓ సర్‌ప్రైజ్. ఈ టీమ్ అందరికీ శుభాకాంక్షలు" అని చెప్పారు"ప్రియదర్శి మంచి సినిమాలు చేస్తూ వస్తున్నాడు. నవనీత్ టెన్షన్ లేకుండా కనిపిస్తున్నాడు. సినిమా బాగా వచ్చిందనుకుంటున్నాను. చిన్న సినిమాలు బాగా ఆడుతున్న టైమ్ ఇది. ఈ యంగ్ టీమ్ చేసిన ఈ చిత్రం సక్సెస్ సాధిస్తుందని ఆశిస్తున్నాను"



# శృంగారానికి ఓకే.. పెళ్లి చేసుకోను..



భారతీయ సినిమా పరిశ్రమలో అత్యంత ప్రతిభావంతులైన యువ హీరోయిన్లలో శృతి హాసన్ ఒకరు. తండ్రి కమల్ హాసన్ నుంచి వారసత్వాన్ని స్వీకరించినప్పటికీ.. తనకంటూ ప్రత్యేకంగా, సొంతంగా గుర్తింపును పొందారు. నటిగానే కాకుండా గాయకురాలిగా, మ్యూజిషియన్‌గా పలు రకాల పాత్రలను పోషిస్తూ తన టాలెంట్‌ను నిరూపించుకొంటున్నారు. అయితే వ్యక్తిగత జీవితం విషయానికి వస్తే.. చాలా అఫైర్లు, బ్రేకప్స్‌తో ముందుకు సాగుతున్నది. అయితే తాజా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో శృతిహాసన్ మాట్లాడుతూ డేటింగ్, అఫైర్ల గురించి బోల్డుగా కామెంట్ చేశారు. ఆమెకు సంబంధించిన రిలేషన్‌షిప్ వివరాల్లోకి వెళితే..దక్షిణాదిలో శృతి హాసన్‌కు సంబంధించిన వ్యక్తిగత జీవితంలో ఎన్నో రూమర్లు, గాసిప్స్ బయటకు వస్తుంటాయి. అయితే వాటిని చాలా బోల్డుగా ఆమె స్వీకరిస్తుంటుంది. చాలా మంది హీరోయిన్లతో ఆమెకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయనే విషయం ఓపెన్ సీక్రెట్. అయితే ఆ బంధాలు మాత్రం ఎక్కువ కాలం కొ కొనసాగించకుండా తాత్కాలికంగా బ్రేకప్ కావడం అంతుపట్టని విషయంగా కనిపిస్తుంటుంది.శృతిహాసన్ విషయానికి వస్తే.. ధనుష్, సిద్ధార్థ్, నాగచైతన్య లాంటి హీరోలతో రిలేషన్‌షిప్, డేటింగ్ వ్యవహారాలు కొనసాగించారనే విషయం అప్పట్లో హాట్ టాపిక్‌గా మారింది. ఆ తర్వాత బ్రిటిష్ మ్యూజిక్ కళాకారుడితో, అలాగే పెయింటర్ హజారికాతో ఆమె బంధాలు పెళ్లి వరకు వచ్చి ఆగిపోయాయి. అయితే వాటిపై ఆమె ఎన్నడూ కూడా పెద్దగా స్పందించలేదు. కానీ తాజాగా తన వ్యక్తిగత, డేటింగ్ లైఫ్‌పై ఓ క్లారిటీ ఇచ్చేసింది.తాజాగా ఆమె జాతీయ మీడియాతో మాట్లాడుతూ.. పెళ్లి అనే అంశంపై నాకు సరైన అవగాహన ఉంది. నేను పెళ్లి చేసుకోవడానికి చాలా ఆలోచిస్తాను. పెళ్లి అనే విషయానికి నేను దూరం. కావాలంటే.. డేటింగ్, అఫైర్, రిలేషన్‌షిప్స్‌కు నేను ఒకే. శృంగార జీవితాన్ని ఆస్వాదిస్తాను. కానీ పెళ్లి మాత్రం చేసుకోను అని ఆమె ఓపెన్‌గా కుండ బద్దలు కొట్టేసినట్టు చెప్పేసింది. అయితే ప్రస్తుతం ఆమె అభిప్రాయం మారకపోతుందా? మనసు మార్చుకోని పెళ్లి చేసుకోకపోతుందా? అనే కామెంట్లు సోషల్ మీడియాలో వినిపిస్తున్నాయి.శృతిహాసన్ కెరీర్ విషయానికి వస్తే.. సినిమాలు, మ్యూజిక్‌తో దూసుకెళ్తున్నారు. ఆమె తాజాగా రాజమౌళి దర్శకత్వం వహిస్తున్న వారణాసి సినిమా టైటిల్ రివీల్ ఈవెంట్‌లో ర్యాప్‌తో సాగే సంచారీ అనే పాటను పాడటమే కాకుండా స్టేజ్ మీద పెర్ఫార్మెన్స్ కూడా ఇచ్చారు. ఈ పాటను పాడి పెర్ఫార్మెన్స్ చేసినందుకు 1 కోటి రూపాయల పారితోషికం అందుకొన్నట్టు సమాచారం.

# రాజా సాబ్ జాతర నెక్ట్స్ లెవెల్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో వస్తోన్న సినిమా ది రాజా సాబ్. వాస్తవానికి ఈ సినిమా ఎప్పుడో రిలీజవాల్సింది కానీ కొన్ని కారణాల వల్ల ఆలస్యమవుతూ వచ్చింది. మొత్తానికి వచ్చే ఏడాది జనవరి 9న సంక్రాంతి కానుకగా రిలీజ్ కానుంది. సంక్రాంతికి పలు సినిమాలు రిలీజ్ కానుండగా ఆ సినిమాలన్నీ అల్రెడీ ప్రమోషన్స్ ను మొదలుపెట్టాయి.కానీ రాజా సాబ్ టీమ్ మాత్రం ఇప్పటివరకు సినిమా నుంచి ఎలాంటి అప్డేట్స్ ను రిలీజ్ చేయడం లేదు. ఎప్పటికప్పుడు ఫస్ట్ సింగిల్ ఇదిగో అదుగో అంటున్నారు తప్పించి పాటలను మాత్రం వదలడం లేదు. సాంగ్స్ రెడీ అంటున్నారు కానీ ఎందుకో మేకర్స్ వాటిని రిలీజ్ చేయడంలో తాత్సారం చేస్తున్నారు. రాజా సాబ్ సినిమాలో మొత్తం ఐదు సాంగ్స్ ఉండగా, వాటిలో రెండు సాంగ్స్ ను లిరికల్ వీడియోలతో సహా రెడీ చేశారట.ఈ రెండింటిలో అన్ని వర్గాల ఆడియన్స్ ను ఏ సాంగ్ అయితే ఎక్కువగా ఎట్రాక్ట్ చేస్తుందని భావిస్తారో దాన్ని ముందుగా రిలీజ్ చేయాలని, ఈ నెలాఖరు లోపే ఫస్ట్ సింగిల్ ను రిలీజ్ చేయాలని మేకర్స్ అనుకుంటున్నారని కొందరంటుంటే సినిమా ఆల్బమ్ మొత్తాన్ని రెడీ చేసి, ఒకేసారి జ్యాక్ బాక్స్ ను రిలీజ్ చేయాలని చూస్తున్నరని మరికొందరు అంటున్నారు. ఇదిలా ఉంటే ఈ సినిమాలోని ఓ సాంగ్ గురించి ఇప్పుడందరూ తెగ మాట్లాడుకుంటున్నారు.తమన్ సంగీతంలో వస్తున్న రాజా సాబ్ లో ఓ జాతర సాంగ్ ఉందని, ఆ సాంగ్ వెండితెరపై నెక్ట్స్ లెవెల్ లో ఉంటుందని, రీసెంట్ టైమ్స్ లో ఈ రేంజ్ జాతర సాంగ్ రాలేదని మేకర్స్ చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నారని, స్క్రీన్ పై జాతర సాంగ్ అదిరిపోయే రేంజ్ లో ఉందని అంటున్నారు. రాజా సాబ్ సాంగ్స్ విష మేకర్స్ ఊరిస్తున్నారు తప్పించి వాటిని మాత్రం వదలకపోవడం ఫ్యాన్స్ ను నిరాశకు గురిచేస్తోంది.



## గ్రంథాలయ వారోత్సవాలు
# విద్యార్థులకు ముగ్గుల పోటీ

**నిర్మల్, నవంబర్ 19 (ప్రభాత సమాచారం)**
58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా బుధవారం మహిళా దినోత్సవం సందర్భంగా రంగోలి ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఇందులో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు గ్రంథాలయ అధికారులు, పి విజయ, శ్రీ రాథోడ్ మోహన్ సింగ్ కటకం సంజీవరెడ్డి, లింగరాజు లెనిన్, శంకర్, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు, మహిళలు పాఠకులు రంగురంగుల ముగ్గులను వేశారు. ఉత్తమ ముగ్గులను ఎంపిక చేసి బహుమతులను ప్రకటించారు.

## షార్ట్‌సర్క్యూట్‌తో మొబైల్
# షాప్‌లో అగ్నిప్రమాదం

**కాగజ్‌నగర్, నవంబర్ 19 (ప్రభాత సమాచారం)**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని వివేకానంద చౌక్ వద్ద ఉన్న శ్రీ బాయ్ సెల్ పాయింట్ మొబైల్ దుకాణంలో మంగళవారం రాత్రి షార్ట్‌సర్క్యూట్ కారణంగా భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో దుకాణంలోని సామగ్రి కాలిపోయి సుమారు ఐదు లక్షల రూపాయల వరకు నష్టం జరిగినట్లు అంచనా వేస్తున్నారు. మంగళవారం రాత్రి సమయంలో దుకాణం మూసి ఉన్న తర్వాత అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. దుకాణం నుండి దట్టమైన పొగ, మంటలు ఎగిసిపడుతుండటం గమనించిన స్థానికులు వెంటనే అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు. సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. తీవ్రంగా ప్రయత్నించి మంటలను అదుపులోకి తీసుకున్నారు. అయితే, అప్పటికే దుకాణంలో ఉన్న మొబైల్ ఫోన్లు, మొబైల్ ఉపకరణాలు (యాక్సెసరీస్), ఫర్నిచర్ తో పాటు ఇతర ముఖ్యమైన సామగ్రి పూర్తిగా కాలిపోయాయి. దీని వలన దుకాణ యజమానికి దాదాపు రూ.5,00,000 (ఐదు లక్షల రూపాయలు) నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక అంచనా. ?షార్ట్‌సర్క్యూట్ కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని భావిస్తున్నారు. ఈ ఘటన పై పోలీసులు కేసు నమోదు చేసి, పూర్తి వివరాల కోసం దర్యాప్తు ప్రారంభించారు.

# పోలీస్ వాహనంలో యువకుల రీల్స్

**ఆదిలాబాద్, నవంబర్ 19 (ప్రభాత సమాచారం)**
సోషల్ మీడియాలో యువకుల రీల్స్ పిచ్చి రోజురోజుకు మరింత పెరిగిపోతుంది. వ్యూస్ కోసం ఎంతకైనా తెగిస్తున్నారు. కొంతమంది ప్రమాదకర స్టంట్స్ చేస్తుంటే.. మరి కొంతమంది చట్ట వ్యతిరేక పనులు చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే.. తాజాగా ఆదిలాబాద్ పోలీస్ శాఖకు చెందిన ఓ ఇన్నోవా వాహనాన్ని ఉపయోగించి ఇద్దరు యువకులు రీల్స్ చేసి, వాటిని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. కాగా అధికారిక వాహనంలో రీల్స్ చేయడం పట్ల తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఈ రీల్ వైరల్ కావడంతో ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. చట్టవిరుద్ధంగా అధికార వాహనంతో రీల్స్ చేసిన యువకుల పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సునీల్ కుమార్ తెలిపారు. కాగా ఈ పోలీస్ వాహనం ఎవరిచ్చారనేది.. పోలీస్ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ప్రస్తుతం ఈ ఇద్దరు యువకుల రీల్స్ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవ్వగా.. పోలీసు వాహనంతో రీల్స్ చేయడం ఏంటని పలువురు నెటిజన్లు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు.

# ఆసిఫాబాద్‌లో 25 తులాల బంగారం, రూ.15 లక్షల నగదు చోరీ





**ఆసిఫాబాద్, నవంబర్ 19 (ప్రభాత సమాచారం)**
జిల్లా కేంద్రంలోని సాయినగర్ కాలనీలో భారీ చోరీ జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. స్థానికంగా నివాసం ఉంటున్న కవిత అనే మహిళ కూరగాయలు విక్రయిస్తూ జీవనం సాగిస్తోంది. ఐదు రోజుల క్రితం తన కుమార్తె డెలివరీ నిమిత్తం ఆమె ఇంటికి వెళ్లింది. బుధవారం వచ్చి చూసేసరికి ఇల్లంతా గందరగోళంగా ఉంది. ఇంట్లో దాచుకున్న డబ్బు, బంగారం కనిపిస్తూ బోరున విలపిస్తూ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. సుమారు 25 తులాల బంగారం, రూ.15 లక్షల నగదును దుండగులు ఎత్తుకెళ్లినట్లు ఫిర్యాదులో పేర్కొంది. పోలీసులు పరిసరాలను పరిశీలించారు. డాగ్ స్క్వాడ్, ఫింగర్ ప్రింట్ బృందాలతో దర్యాప్తు చేపట్టారు.

# కేటీఆర్‌ది డ్యామేజ్ కవర్ చేసుకునే పర్యటన



**ఆదిలాబాద్, నవంబర్ 19 (ప్రభాత సమాచారం)**
జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత ఆదిలాబాద్ పర్యటనలో బీఆర్ఎస్ కు చేసిన డ్యామేజీని కవర్ చేసేందుకే ఆదిలాబాద్‌లో కేటీఆర్ పర్యటన జరిగిందని బోథ్ అసెంబ్లీ ఇంచార్జి ఆడె గజేందర్ అన్నారు. బుధవారం కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయంలో శ్రేణులతో కలిసి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. తాను వస్తున్నానని తెలిసి మార్కెట్ బంద్ పెట్టారని కేటీఆర్ కనీస అవగాహన లేకుండా మాట్లాడారని విమర్శించారు. రాష్ట్ర జిన్నింగ్ యజమానుల పిలుపు మేరకు మార్కెట్ బంద్ అయ్యింది కాని కేటీఆర్ ఇక్కడికొచ్చి ఏదో ఉద్ధరిస్తారని మార్కెట్ బంద్ కాలేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతుల శ్రేయస్సు గాలికొదిలేసిన మీరు ఇప్పుడు రైతుల సంక్షేమమంటూ మాట్లాడటం, వారిపై లేని ప్రేమను ఒలకబోయడం విడ్డూరంగా ఉందన్నారు. మీ హయాంలో ఖమ్మంలో మిర్చి రైతులు బోథ్‌లో తెల్ల జొన్నల రైతులను ఇబ్బందులకు గురి చేయలేదా అని ప్రశ్నించారు. ఇదిగో రణమాఫీ అంటూ ఆశ చూపారే కాని ఇచ్చింది లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏక కాలంలో రెండు లక్షల రుణ మాఫీ చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎకరాకు 12వేల రూపాయల రైతు భరోసా ఇస్తుందని మీ హయాంలో బడా భూస్వాములకు మేలు చేసేలా గుట్టలకు పుట్టలకు ఇచ్చారన్నారు. తమ ప్రభుత్వం దాదాపు లక్ష కోట్లు రైతుల సంక్షేమం కోసం ఖర్చు చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన చూసి ఓర్చుకోలేక ఇక్కడికొచ్చి రైతులను రెచ్చగొట్టి పోదామనే ఆలోచన తప్ప మరోటి కాదన్నారు. మీ ప్రభుత్వ హయాంలో సబ్సిడీలు లేవని ,ఉన్నవి కాస్తా ఎత్తేసారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం, ప్రజల కోసం అనేక సబ్సిడీలు ఇస్తోందన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి 5లక్షలు ఇస్తుందన్నారు. రైతులను మోసం చేసిన చరిత్ర మీదైతే రైతు సంక్షేమం కోసం పాటు పడే ప్రభుత్వం తమదన్నారు. కోసజూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ముందు కేటీఆర్ పలికిన ప్రగల్భాలకు అక్కడి ఓటర్లు గట్టిగా బుద్ధి చెప్పారన్నారు. త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికలలోనూ సేమ్ సీన్ రిపీట్ అవుతుందని ధీమా వ్యక్తం చేసారు. ప్రజల సంక్షేమం కోసం పని చేస్తున్న ప్రజా ప్రభుత్వం పై అవాకులు చవాకులు పేలితే చూస్తూ ఊరుకోమని ఖబడ్దార్ అని హెచ్చరించారు. ఇక బీజేపీ ఏనాడు రైతుల గురించి ఆలోచించింది లేదన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ చెందిన స్థానిక ఎంపీ ఎమ్మెల్యే లకు రైతు గోస పట్టదన్నారు. సీసీఐ తేమ నిబంధనలపై ఎందుకు కేంద్ర ప్రభుత్వం తో మాట్లాడి పరిష్కరించడంలేదని ప్రశ్నించారు. విదేశాల నుండి పత్తి దిగుమతి చేసుకుంటున్న కేంద్రం స్థానిక రైతులకు అన్యాయం చేస్తోందన్నారు. అందుకే ఎకరాకు 10 క్వింటాళ్ల కొనుగోలు నుండి 7కి తగ్గిందన్నారు. మన పత్తి విదేశాలకు ఎగుమతి అయ్యేలా స్థానిక బీజేపీ ప్రజాప్రతినిధులు ప్రయత్నించాలే కాని వారికి అన్యాయం జరుగుతున్నా చూస్తూ ఊరుకుంటున్నారని విమర్శించారు. జూబ్లీహిల్స్‌లో గెలుస్తామని విర్రవీగిన పార్టీ కనీసం డిపాజిట్ కూడా దక్కించుకోలేక పోయిందని అన్నారు. ప్రతిపక్షాలకు నిజంగా ప్రజలు, రైతులపై ప్రేముంటే అభివృద్ధికి సహకరించాలే కానీ అనవసరంగా విమర్శలు గుప్పించవద్దని హితవు పలికారు. ఈ సమావేశంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, గిమ్మ సంతోష్ రావు, లోక ప్రవీణ్ రెడ్డి, రంగినేని శాంతన్ రావు, బండారి సతీష్, రఫీఖ్, జాఫర్ అహ్మద్, దేరా కృష్ణా రెడ్డి పాల్గొన్నారు.



# దొరికిన మొబైల్ అందజేత

**నిర్మల్, నవంబర్ 19 (ప్రభాత సమాచారం)**
దొరికిన మొబైల్ ఫోన్‌ను బాధితుడికి అందజేసి నిజాయితిని చాటుకున్నాడు ఓ విద్యార్థి. నిర్మల్ పట్టణంలోని శాంతినగర్ జర్నలిస్ట్ కాలనీకి చెందిన రాంపెల్లి సాయి స్వరూప్ శ్రీనగర్‌కాలనీ వైపు వెలుతున్న క్రమంలో రోడ్డుపై మొబైల్ ఫోన్ దొరికింది. దొరికిన మొబైల్ ఫోన్‌ను తన వద్ద ఉంచుకోవద్దని, మొబైల్ పోగొట్టకున్న వ్యక్తికి దీన్ని అందించాలని అతడు నిర్ణయించుకున్నాడు. మొబైల్ తెరిచి చూసేసరికి స్కీన్ లాక్ ఉండడంతో ఆ వ్యక్తే ఫోన్ చేసేదాక చూశాడు. అంతలోనే మొబైల్ పొగొట్టుకున్న ఓఏఆర్ కానిస్టేబుల్ తన మొబైల్‌కు కాల్ చేయడంతో అతని వివరాలు కనుకుని స్వయంగా అతని వద్దకే వెళ్లి దొరికిన ఫోన్‌ను అందజేసి నిజాయితీని చాటుకున్నాడు.

# జోరుగా టెట్ దరఖాస్తులు

**నిర్మల్, నవంబర్ 19 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ ఉపాధ్యాయులకు టెట్ తప్పనిసరిని ప్రభుత్వం ఆదేశించడంతో నిర్మల్ జిల్లాలో ప్రభుత్వ ఉపాధ్యాయులు ఇంటర్నెట్ సెంటర్లలో జోరుగా దరఖాస్తులు చేసుకుంటున్నారు. జిల్లాలో వివిధ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు అందరూ కూడా టెట్ పరీక్షలో ఉత్తీర్ణత కావాలని ప్రభుత్వం సూచించిన నేపథ్యంలో పరీక్ష రాసేందుకు అవసరమయ్యే దరఖాస్తులను ఆన్లైన్లో నమోదు చేసుకుంటున్నారు. దీంతో ఉపాధ్యాయుల సందడి కనిపిస్తుంది. దరఖాస్తు చేసుకునేందుకు చివరి గడవని ఉపాధ్యాయులు తెలిపారు.



# సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి

**ఆదిలాబాద్, నవంబర్ 19 (ప్రభాత సమాచారం)**
కార్మికులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని కోరుతూ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్ మాట్లాడుతూ.. మున్సిపల్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. ప్రమాదవశాత్తు మరణించిన కుటుంబాలకు రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు.












# ఈ అవార్డు మనందరి కృషి ఫలితం


**ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా కలెక్టర్‌కు ఘన స్వాగతం పలికిన ఉద్యోగులు**

**ఆదిలాబాద్, నవంబర్ 19 (ప్రభాత సమాచారం)**

జల సంరక్షణలో ఆదర్శంగా నిలిచి రాష్ట్రపతి అవార్డును అందుకున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా బుధవారం సాయంత్రం జిల్లా కేంద్రానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు శ్యామల దేవి, సోమ రాజేశ్వర్ పూలమొక్కలు అందించి ఘన స్వాగతం పలికారు. అధికారులు, సిబ్బంది, ప్రజలు, విద్యార్థులు భారీగా చేరుకుని కలెక్టర్‌ను అభినందించారు. స్థానిక ఆఫీసర్స్ క్లబ్ నుండి క్యాంప్ కార్యాలయం వరకు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. గుస్సాడి నృత్యాలు, బతుకమ్మ, బోనాల నృత్యాలు, మహిళల సందడి, అధికారులు, సిబ్బంది ఉత్సాహపూర్వకంగా పాల్గొనడం వలన ర్యాలీ సందడి వాతావరణాన్ని సృష్టించింది. కలెక్టర్ దంపతుల పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ జాతీయ పురస్కారం వ్యక్తిగతంగా నాది కాదని, మనందరి కృషి, నిబద్ధతకి వచ్చిన గుర్తింపు అన్నారు. ఆదిలాబాద్ ప్రజల ప్రేమ, సత్కారం తనకు అపారమైన ఉత్సాహాన్ని ఇచ్చిందని చెప్పారు. అక్షరక్రమంలో ముందే ఉండే ఆదిలాబాద్, అభివృద్ధిలో కూడా ముందువరుసలో ఉండేలా కృషి కొనసాగుతుందని పేర్కొన్నారు. జిల్లాలో అమలైన రైన్వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు, చెరువుల పునరుద్ధరణ, లోతుదిద్దడం, వాటర్ స్మార్ట్ విలేజ్ కార్యక్రమాలు, గ్రామ జల్ కమిటీల భాగస్వామ్యం, పాఠశాల స్థాయిలో నీటి సంరక్షణ ప్రచారం వంటి విస్తృత చర్యల ఫలితంగానే ఈ జాతీయ గుర్తింపు లభించిందని వివరించారు. దక్షిణ జోన్‌లో మొదటి స్థానం సాధించడం జిల్లాకు గర్వకారణమని, కేంద్రం ప్రకటించిన రూ. 2 కోట్లు జల సంరక్షణలో మరిన్ని వినూత్న కార్యక్రమాలకు వినియోగిస్తామని తెలిపారు. న్యూఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అవార్డు అందుకోవడం అత్యంత గౌరవకరమైందని చెప్పారు. ఈ పురస్కారం మనందరికీ ప్రేరణ. ఆదిలాబాద్‌ను దేశవ్యాప్తంగా జల సంరక్షణకు ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దుతాం అని కలెక్టర్ హామీ ఇచ్చారు.

# ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ పండుగలా జరపాలి





**నిర్మల్, నవంబర్ 19 (ప్రభాత సమాచారం)**

రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని పండుగలా నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం మధ్యాహ్నం హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం నుంచి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, సీఎస్ రామకృష్ణారావు, జిల్లాల కలెక్టర్లు, మహిళా సంఘాల ప్రతినిధులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, భారత మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ 108వ జయంతి సందర్భంగా రాష్ట్రంలోని దాదాపు ఒక కోటి మంది మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. “మహిళల ఉన్నతి – తెలంగాణ ప్రగతి” పేరిట గ్రామీణ ప్రాంతాల్లో 65 లక్షల, పట్టణాలలో 35 లక్షల చీరలు పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. మహిళా సమాఖ్య సభ్యులు, 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు చీరలు అందేలా అధికారులు కార్యాచరణ సిద్ధం చేయాలని సూచించారు. మహిళల ఆత్మగౌరవాన్ని పెంచే దిశగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని సీఎం పేర్కొన్నారు. వడ్డీ లేని రుణాలు, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, పెట్రోల్ బంకులు, సోలార్ ప్లాంట్ల నిర్వహణ, అమ్మ ఆధర్శ పాఠశాలలు వంటి పలు రంగాల్లో మహిళలకు అవకాశాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. ఉచిత బస్సు ప్రయాణంతో పాటు అద్దె బస్సులు కేటాయించి మహిళలను యజమానులుగా మారుస్తున్నామని తెలిపారు. 2034 నాటికి కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని సీఎం ప్రకటించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలో మహిళా సంఘాలకు సభ్యులైన ప్రతి మహిళతో పాటు 18 ఏళ్లు నిండిన అన్ని మహిళలకు చీరలు అందేలా విభాగాలు ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాకు 1,70,331 చీరలు కేటాయించగా, అందులో 1,14,681 చీరలు చేరుకున్నాయని, మిగతా 55,650 చీరలు త్వరలోనే అందనున్నాయని తెలిపారు. చీరలను సురక్షితంగా నిల్వ చేయాలని, నియోజకవర్గాల వారీగా ప్రత్యేక అధికారులను నియమించనున్నట్లు వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లో డిసెంబర్ 9లోపు పంపిణీ పూర్తి చేసి, పట్టణ ప్రాంతాల్లో మార్చి 1 నుండి 8 వరకు కార్యక్రమం నిర్వహించాలన్నారు. చీరలు పొందిన మహిళల వివరాలను ఫేస్ రికగ్నిషన్ ద్వారా నమోదు చేయాలని ఆదేశించారు. జిల్లాలో నిర్మాణంలో ఉన్న ఇందిరా మహిళా శక్తి భవనాన్ని త్వరలో పూర్తిచేయనున్నట్లు తెలిపారు. పెట్రోల్ బంకుల నిర్మాణానికి అనువైన స్థలాలను వెంటనే గుర్తించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్ కిషోర్, కుమార్ కుమార్, జెడ్పీ సీఈవో గోవింద్, డిపిఓ శ్రీనివాస్, ఏపీడీ చరణ్ దాస్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు గంగామణి, మండల మహిళా సంఘాల ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



## పుస్తక ప్రదర్శన

**మంచిర్యాల, నవంబర్ 19 (ప్రభాత సమాచారం)**

58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా మంచిర్యాలలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో బుధవారం పుస్తక ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులు వివిధ సబ్జెక్టులకు సంబంధించిన పుస్తకాలను వీక్షించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ రామక పాండురంగ శర్మ ప్రదర్శనను ఉద్దేశించి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. గ్రంథాలయంలో ఉన్న పుస్తకాల ప్రాధాన్యత గురించి వివరించి, విద్యార్థులు పఠనాసక్తిని పెంపొందించుకోవాలని సూచించారు. ప్రతి సబ్జెక్టుపైన సమగ్రమైన జ్ఞానాన్ని కలిగి ఉండాలన్నారు. ఈ ప్రదర్శనలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ అనూష, లైబ్రేరియన్ డాక్టర్ పద్మారాణి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 21న మినీ జాబ్ మేళా

**మంచిర్యాల, నవంబర్ 19 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల ఐటిఐ క్యాంపస్ మోడల్ క్యారియర్ సెంటర్ లో ఈనెల 21న మినీ జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ తెలిపారు. మంచిర్యాల ప్రైవేట్ ఆసుపత్రి, హైదరాబాద్ అపోలో ఫార్మసీలో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.

## రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అమలు చేయాలి

**వాంకిడి, నవంబర్ 19 (ప్రభాత సమాచారం)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అమలు చేసి యువతకు తోడ్పాటు అందించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి చిరంజీవి అన్నారు. బుధవారం వాంకిడి మండల అభివృద్ధి అధికారి పాటిల్ జోష్నాను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం సమర్పించారు. యువతకు స్వయం ఉపాధి కోసం ప్రతిఒక్కరికి ‘రాజీవ్ యువ వికాస్’ పథకాన్ని అందించాలని కోరారు.



## దేవాదాయశాఖ కమిషనర్‌ను కలిసిన ముధోల్ ఎమ్మెల్యే

**ముధోల్, నవంబర్ 19 (ప్రభాత సమాచారం)**

బుధవారం హైదరాబాద్‌లో రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హరీష్‌ను ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా, నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న ఆలయాలను త్వరగా మంజూరు చేయాలని, మంజూరైన ఆలయాలకు టెండర్ అప్రూవల్ ఇవ్వాలని, అలాగే పెండింగ్ బిల్లులు చెల్లించేలా చూడాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో నాయకులు రమేష్, భోస్లే పండిత్ పటేల్, వినోద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

